పంచబాణకల్ప
సువర్ణ మిశ్రమము, నిస్సత్తువ, నరముల బలహీనత, రక్త బ్లడ్ ప్రెషర్, వాతగ్రస్తము, ఆయాసము, మధుమేహము మొదలగు అన్ని జబ్బులను హరించును. రక్తపుష్టిని, గుండెకు బలమునియిచ్చును మూత్ర దోషములను హరించును. ఆయుర్వేద పద్ధతులపై శాస్త్రీయముగా తయారు కాబడినది
20 రోజులమందు 40 పొట్లములు రు. 15-0-0 వి. పి. 1-0-0
ఇండియన్ మెడిసిన్ హౌస్
విజయవాడ-2 ఫోన్ నెం:818

Reg. No. H-634 200700 4 పేజీలు: 7 నయాపైసలు

ఆంధ్రజనత

Andhra Janatha సంపాదకుడు: కె. యస్. సుబ్రహ్మణ్యం Hyderabad

Free Book
పడుచుల హీరాయిల్ స్నో టాల్కంపౌడర్
RATHOD TRADING CO. MADRAS

సంపుటి 3 హైదరాబాద్: శనివారం 8-3-1958 సంచిక 237

తెలంగాణాప్రాంతాన్ని అలక్ష్యంచేస్తున్నారనటంలో నిజంలేదు

బడ్జెట్‌పై విమర్శలకు ఆర్థికమంత్రి శ్రీ గోపాలరెడ్డి సమాధానం

రాష్ట్రాభ్యుదయానికి సమదృష్టితో కృషి సల్పటమే ప్రభుత్వ ధ్యేయం: ఎక్కువతక్కువ భావాలు విడనాడాలని విజ్ఞప్తి

హైదరాబాద్, మార్చి 7

తెలంగాణా ప్రాంతాన్ని ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తున్నదన్న ఆరోపణలు పూర్తిగా నిరాధారమైనవనీ, అదేవిధంగా ఆంధ్ర, తెలంగాణాల మధ్య జరిగిన "పెద్దమనుషుల ఒడంబడిక" ఉల్లంఘించబడిందన్న ఆరోపణకూడా సత్యదూరమైనదేనని బడ్జెట్‌పై గత నాలుగు రోజులుగా జరిగిన చర్చకు సమాధానమిస్తూ ఆర్థికమంత్రి శ్రీ గోపాలరెడ్డిగారు నేడు రాష్ట్ర అసెంబ్లీలో ప్రకటించారు.

బడ్జెట్‌పై చర్చలో సభ్యులు వెల్లడించిన వివిధ అభిప్రాయాలకు, విమర్శలకు సమాధానాలిస్తూ శ్రీ గోపాలరెడ్డి దాదాపు మారు నిమిషాలు ప్రసంగించారు.

ఆంధ్ర ప్రాంతంలోని ప్రభుత్వోద్యోగులు తాము గొప్ప వాళ్ళమనే భావం విడనాడాలనీ, అదేమాదిరి తెలంగాణా ప్రాంతంలోని ప్రభుత్వోద్యోగులు కూడా తాము తక్కువవారమనే భావాన్ని వదులుకొని ఉభయ ప్రాంతాల వారు రాష్ట్ర శ్రేయస్సు కొరకు ఉమ్మడిగా కృషిచేయాలనీ శ్రీ గోపాలరెడ్డి విజ్ఞప్తి చేశారు.

శ్రీమతి టి. లక్ష్మీకాంతమ్మగారు అధ్యక్షత వహించారు. నాలుగు రోజులపాటు జరిగిన ఈ సాధారణ చర్చలో మొత్తం 84 మంది సభ్యులు పాల్గొన్నారు. తెలంగాణా నిర్లక్ష్యం చేయబడుతున్నదనీ, ఉద్యోగుల మధ్య వివక్షత చూపబడుతున్నదనీ కొందరు సభ్యులు విమర్శించారు.

ఆంధ్రప్రదేశ్ మొత్తంగా పురోగమించేటట్లు చేయటానికి ప్రభుత్వం నిశ్చయించినదని తన సమాధానంలో ఆర్థికమంత్రి స్పష్టంచేశారు. ఆంధ్రప్రదేశ్ ఏర్పడేటప్పుడు తెలంగాణాకు ఇవ్వబడిన హామీలన్నీ ఆచరణలో పెట్టబడుతున్నవని శ్రీ గోపాలరెడ్డి ఆయన చెప్పారు. కొందరు తెలంగాణా సభ్యులు చేసిన ఆరోపణలు పూర్తిగా నిరాధారమైనవని ఆయన అన్నారు. కేటాయించబడిన మొత్తాలు వినియోగం జరగలేదన్న విమర్శలకు సమాధానమిస్తూ, కొన్ని డిపార్టుమెంటులు ఈ మొత్తాలను పూర్తిగా వినియోగించనందుకు మంత్రివర్గం అంతటిని విమర్శించవలసిరాదనీ ఆయన అన్నారు. కొత్త పాలన విధానంలోని లోపాలవల్ల పొరపాట్లు జరగవచ్చు. కేటాయించబడిన మొత్తాలకన్న ఎక్కువ ఖర్చు పెట్టిన శాఖలు కూడా ఉన్నాయి. సభ్యులు పూర్తివివరాలను క్షుణ్ణంగా పరిశీలిస్తే పరిస్థితి వారికి అవగతం కాగలదని ఆయనఅన్నారు.

ఏప్రాంతంలో వసూలు చేయబడిన మొత్తం ఆప్రాంతంలోనే ఖర్చుచేయబడాలనే వాదనను ఖండిస్తూ ఇందువల్ల కొన్ని క్లిష్టసమస్యలు ఉత్పన్నం కాగలవని ఆయన అన్నారు. ఏమి జిల్లాలో వసూలు చేయబడినశిస్తును తమకే ఖర్చు చేయాలని ప్రతిజిల్లావారు కోరగలరు. అంతా ఒకేగేలంటే పరిస్థితి ఎంతక్లిష్టమౌతుందో వేరే చెప్పనవసరం లేదు. అన్ని అంశాలను పరిశీలించి వెనుకబడిన ప్రాంతాలను అభివృద్ధి చేసేవిధంగా పథకాలు ఉండాలని

ప్రాంతీయ కాంగ్రెస్ కమిటీ కార్యవర్గ సమావేశంలో తీర్మానాలు

హైదరాబాద్, మార్చి 7

తెలంగాణా ప్రాంతీయ కాంగ్రెస్ కమిటీ కార్యవర్గ సభ్యులు నేడు ఇక్కడ ఒక సమావేశాన్ని జరిపి తెలంగాణా అభివృద్ధికి సంబంధించిన విషయాలలో ప్రభుత్వం చిన్నచూపు చూస్తున్నదని ఇటీవల వివిధ వర్గాల నుంచి వస్తున్న విమర్శలన్నిటినీ పరిశీలించారు. ఇందుకు సంబంధించిన విషయాలన్నిటినీ తనభేటీలో తెలంగాణా అభివృద్ధివిషయంలో ప్రభుత్వానికివ్రాసి తగిన చర్యలుగైకొనటానికిగాను ఒక ఉప సంఘాన్ని నియమించారు.

ఉప సంఘంలో సభ్యుల పేర్లు: శ్రీయుతులు పి. వి. నరసింహారావు, ఎన్. రామచంద్రారెడ్డి, వాసుదేవనాయక్, కొండా లక్ష్మణ్, కె. ఎస్. నారాయణ.

సమావేశంలో రెండు తీర్మానాలు జరిగాయి.

తెలంగాణా అభివృద్ధి మొత్తం, ఆంధ్ర ప్రాంతానికి చెందిన సమస్యలనీ ఇవి పార్టీ రాజకీయాలకు అతీతంగా ఉంచవలసిన విషయంఅని ఒకతీర్మానంలో పేర్కొని, తెలంగాణా అభివృద్ధికి సంబంధించి ప్రాంతీయ కాంగ్రెస్ కమిటీ సాగిస్తున్న కృషిలో తెలంగాణా ప్రజలంతా సహకరించాలని కార్యవర్గసభ్యులు విజ్ఞప్తి చేశారు. మరొక తీర్మానంలో తెలంగాణాలోని ప్రభుత్వోద్యోగుల విషయానికి సంబంధించి కొన్నివర్గాల అసంతృప్తి తీవ్రంగా సాగుతున్నదనీ, ఈ విషయాన్ని పరిశీలించటానికిగాను

(మిగతా 4వ పేజీలో)

నాగార్జునసాగర్ నిర్మాణం

లోక్‌సభలో ప్రస్తావన

న్యూఢిల్లీ, మార్చి 7

నాగార్జున సాగర్ ప్రాజెక్టునిర్మాణ నిర్ణీత కార్యక్రమం ప్రకారం సాగిపోతున్నదని లోక్ సభలో కేంద్ర ఇరిగేషన్ మంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ ఈ రోజున తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో నదీ లోయ ప్రాజెక్టులకు సంబంధించిన ప్రశ్నకు సమాధానమిస్తున్న సందర్భంలో శ్రీ పాటిల్ పై విషయం తెలిపారు.

ఈ ప్రాజెక్టు నిర్వహణకు కేంద్ర ప్రభుత్వం ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వానికి వడ్డీతో కూడుకొన్న ఋణంఇచ్చి సహాయం చేస్తున్నదని శ్రీ పాటిల్ అన్నారు.

ఈ యేడాదికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కనీసం 8 కోట్ల రూపాయలు ఇవ్వాలని కోరగా 7.45 కోట్లకు మంజూరీ ఇవ్వబడినదని శ్రీ పాటిల్ చెప్పారు.

అనుబంధ ప్రశ్నలకు సమాధానమిస్తూ శ్రీ పాటిల్ ఆంధ్ర ప్రభుత్వం ఇప్పుడు మంజూరు చేయబడిన ధనం కంటే ఎక్కువ ధనాన్నే కోరినదని అన్నారు.

బ్రిటిష్ రక్షణమంత్రి మాస్కో పర్యటన

కేవలం మర్యాద కోసం మాత్రమే

లండన్, మార్చి 7

బ్రిటిష్ రక్షణ మంత్రి డంకన్ శాండిస్ సోవియట్ యూనియన్ ఆహ్వానంపై మాస్కో వెళ్ళనున్నారని ఒక అధికార ప్రకటనలో నేడు వెల్లడించబడినది. ఐతే పర్యటన కేవలం మర్యాద కోసం మాత్రమే తప్ప సంప్రదింపుల కోసం జరగటం లేదనీ ఆ ప్రకటనలో వెల్లడించబడినది.

డంకన్ శాండిస్ చాలా నెలలకుగాని మాస్కో వెళ్ళలేడట.

కేంద్ర పన్నుల నుంచి వాటా

పశ్చిమబెంగాల్ అసంతృప్తి

కలకత్తా, మార్చి 7

కేంద్రపన్నులనుంచి రాష్ట్రానికివ్వబడుతున్న కోటావిషయంలో అసంతృప్తిని ప్రకటిస్తున్న అనధికార తీర్మానాన్ని పశ్చిమబెంగాల్ అసెంబ్లీ ఈ రోజున ఆమోదించినది.

కేరళలో ఆరు కొత్త పన్నుల విధింపు

55 లక్షల బడ్జెటు లోటును తీర్చడానికి ఆర్థికమంత్రి ప్రతిపాదనలు

త్రివేండ్రం, మార్చి 7

కేరళ ఆర్థికమంత్రి శ్రీ అచ్యుతమీనన్ ఈ రోజున అసెంబ్లీకి సమర్పించిన 1958-59 సంవత్సరపు బడ్జెటులో సుమారు 66.78 లక్షల ఆదాయాన్ని తెచ్చే కొత్త పన్నుల ప్రతిపాదనలు చేశారు.

ఈ కొత్త పన్నుల ప్రతిపాదన ప్రతిపాదనగా బడ్జెటులో ఉన్న 327 [illegible] లోటు భర్తీఅయి 84.01 లక్షల [illegible] గులు ఏర్పడినదని అచ్యుతమీనన్ అన్నారు.

1958-59 లో ఆదాయం 33.62 కోట్లు, ఖర్చు 34.17 కోట్ల [illegible] టుందని ఆయన అంచనాలు [illegible] రారు. బడ్జెటు ప్రతిపాదనలు రూపొందించిన తర్వాత ప్రభుత్వ ఉద్యోగులకు ఇవ్వబడుతున్న ప్రత్యేక కరువుభత్యం కింద కేంద్ర ప్రభుత్వం ఇచ్చే వాటా పెంచబడినట్టు తెలుపబడిందని ఆయన అన్నారు. ఈ చర్య ఫలితంగా కేరళ ప్రభుత్వానికి అదనంగా 22.06 లక్షల రూపాయలు లభిస్తుందని, అందుచేత ఆదాయంలో లోటు 32.77 వరకు తగ్గిందని ఆయన అన్నారు.

దేశీయ వైద్యానికి ప్రోత్సాహం

ద్వితీయ ప్రణాళికలో కోటి రూపాయల కేటాయింపు

న్యూఢిల్లీ, మార్చి 7

ఆయుర్వేదం, యునానీ, హోమియోపతి, ప్రకృతి చికిత్స మొదలైన దేశీయ వైద్య విధానాలను అభివృద్ధి పర్చటానికిగాను ద్వితీయ ప్రణాళికలో కేంద్ర ప్రభుత్వం కోటి రూపాయలు కేటాయించినట్టు కేంద్ర ఆరోగ్య మంత్రిత్వశాఖ నేడు వెలువరించిన ఒక ప్రకటనలో వివరించ బడినది.

శ్రీనగర్‌లో సభలు, ఊరేగింపులపై నిషేధం

శ్రీనగర్, మార్చి 7

శ్రీనగర్ జిల్లాలో రేపటినుండి సభలు, ఊరేగింపులు జరగకుండా నిషేధం విధించటానికి వీల్లేదని జమ్మూ కాశ్మీర్ ప్రభుత్వం నేడు ఒక నిషేధాజ్ఞను జారీ చేసింది.

రైళ్ళు, రైలుపెట్టెలు, బళ్ళు

రైల్వేగార్డులపై లోక్‌సభలో చర్చ

న్యూఢిల్లీ, మార్చి 7

రైల్వే గార్డులకు సంబంధించి "మాండ్ల"పై లోక్‌సభలో ఈ రోజున చర్చ జరిగినప్పుడు సభ్యులలో చాలామంది రైళ్ళలో అవినీతిని, టిక్కెట్టు లేకుండా ప్రయాణాలను అరికట్టటానికి ప్రభుత్వం ఎక్కువశ్రద్ధ తీసుకోవాలనీ పదేపదే ఉద్ఘాటించారు. బ్రెయిన్‌లలో జోర నడుపుతాయాలు, తదితర సౌకర్యాల విషయంలోకూడా శ్రద్ధతీసుకోవాలని అన్నారు. గ్వాలియర్ సమీప ప్రాంతానికిచెందిన ఒక సభ్యుడు మాట్లాడుతూ తనప్రాంతంలో బ్రెయిన్‌ల వేగం పరిధంగాఉండంలేదు సైకిల్ వేగం కంటె తక్కువగాఉన్నదని అన్నాడు. అస్సామ్ ప్రాంతానికిచెందిన మరొక సభ్యుడు "అస్సామ్‌లో బ్రెయిన్‌లు ఇంచుమించు రెండెడ్లబళ్ళలా నడుస్తాయని" అన్నాడు.

మరొక సభ్యుడైతే "భారతదేశంలో ప్రతిరైల్వే ఇంజన్ దేనికదిప్రత్యేకవింత లక్షణాలను కలిగిఉన్నదనీ, రైల్వే పరిపాలకులు ఈ విషయాన్ని గమనించి ప్రమాదాలు జరుగకుండా ప్రత్యేకమైన శ్రద్ధ వహించాలనీ, ప్రతి రైల్వే ఇంజన్‌ను ఎప్పటికప్పుడు చేతులు మార్చుక నిత్యం ఒక డ్రయివర్ అధీనంలోనే ఉంచాలనీ" అన్నాడు. చర్చ ఇంకా పూర్తికాలేదు.

న్యూ యార్కు పత్తి

శుక్రవారం, మార్చి 7

ఆరంభ ధర	35.59
ముగింపుధర	35.68

కృష్ణానదిలో పడవ ప్రమాదం

స్త్రీలు పిల్లలతోసహా 11 మంది మృతి

హైదరాబాద్, మార్చి 7

విజయవాడకు సమీపంగా నిన్న రాత్రి కృష్ణానదిలో ఒక పడవ మునిగి 5గురు స్త్రీలు, ఆరుగురు పిల్లలు చనిపోయినట్టు నేడు ఇక్కడ పోలీసు అధికారులకు అందిన వర్తమానాన్నిబట్టి తెలుస్తున్నది. ఏడుగురు ఒడ్డుకు ఈదుకువచ్చారు.

పడవలో ఉన్న మొత్తం ప్రయాణికులసంఖ్య 19. బంధువుల శ్రాద్ధకార్యానికి వెళ్ళి తిరిగివస్తున్న సమయంలో ఈ ప్రమాదం సంభవించినది.

తెనాలికి 12 మైళ్ళదూరంలోవల్లభాపురం అనే గ్రామం నుంచి వారు తిరిగి వస్తున్నారు. కృష్ణానదిని దాటుతుండగా విజయవాడకు పదిమైళ్ళ దూరంలో హఠాత్తుగా ఒక చోట పడవ మునిగిపోయి ఈ ప్రమాదం సంభవించింది. గుంటూరు పోలీసుల కథనం ప్రకారం ఒక గౌడ కుటుంబానికి చెందిన 14 మంది తమ బంధువులకు సంబంధించిన శ్రాద్ధ కార్యక్రమంలో పాల్గొనటానికిగాను నిన్నటిదినం కృష్ణానదిని దాటి అవలి ఒడ్డుకు వెళ్ళారు. తిరిగివెళ్లేవారు ఝామున ఈవలిఒడ్డుకు రాబోతున్న సమయంలో మరి నలుగురు వారితో జేరినారు. వారిలో ఒకరు నది ఒడ్డున ఖాళీగాఉన్న ఒక పడవ పనోయంతో ఎందర్నో రేవు దాటించటానికి పూనుకొన్నారు. పడవ చాలా పాతది. నది మధ్యకు వెళ్ళేసరికి పడవలో ఉన్న బిల్లుగుండా నీరు లోపలికి ప్రవేశించి పడవ మునిగిపోయింది. ఇద్దరు ఆడవాళ్ళు, ఏడుగురు మొగవాళ్ళు ఈదుకుని ఒడ్డుకు జేరికొన్నారు. మిగిలినవారు చనిపోయారు.

హోలీ దుస్సంఘటన

కేరళ, మార్చి 7

నిన్న మధ్యాహ్నం ఇక్కడ హోలీ పండుగ సందర్భంగా స్థానిక [illegible] ఆవరణంలో జరిపినబాణాసంచాకార్యక్రమంలో కొన్ని గురితప్పి దాదాపు 50 మందికి గాయాలు తగిలినవి.

దుకాణాలకు తిరిగి సూర్యోదయం

అకోలాలో హర్‌తాళ్ సమాప్తి

అకోలా, మార్చి 7

అక్కడ్రాయిపన్నుకు వ్యతిరేకంగా పదకొండు రోజులు హర్‌తాళ్ అనంతరం అకోలాలో నేటి ఉదయం తిరిగి దుకాణాలన్నీ తెరువబడినవి. ఉభయ పక్షాల వాదనలు విన్న తరువాత మూడు వెల్లో యీ విషయంపై రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం గైకొంటుందని పార్లమెంటుపక్షీయుడు శ్రీ గోపాలరావు ఖేడ్కర్, శాసనపక్షీయుడు శ్రీ బ్రిజ్‌లాల్ బియానీ హామీఇచ్చిన కారణంగా హర్‌తాళ్ నిన్న రాత్రితో ముగించబడినది.

కేరళ విద్యామంత్రి ఎన్నిక వివాదం

అప్పీల్ త్రోసివేత

ఎర్నాకులం, మార్చి 7

కేరళ విద్యామంత్రి జోసఫ్ ముండశ్సేరి ఎన్నిక వివాదానికి సంబంధించి ట్రిబ్యునల్ తీర్పుకు వ్యతిరేకంగా సత్యర్థులలో ఒకరైన కాంగ్రెస్ అభ్యర్థి చేసిన అప్పీలును కేరళహైకోర్టు నేడు త్రోసి పుచ్చినది. విద్యామంత్రి ఎన్నిక న్యాయమైనదే అన్న ట్రిబ్యునల్ నిర్ణయాన్ని కోర్టువారు అంగీకరించారు.

మౌలానా ఆజాద్ స్మారక మందిరం

కాంగ్రెస్ అధిష్ఠాన వర్గంచే కమిటీ ఏర్పాటు

న్యూఢిల్లీ, మార్చి 7

స్వర్గీయ మౌలానా ఆజాద్ స్మారక మందిరాన్ని నిర్మించటానికి సంబంధించిన సన్నాహాలను సాగించటానికిగాను కాంగ్రెస్ అధిష్ఠానవర్గం ఈ రోజున పదకొండుగురు సభ్యులతో కూడిన ఒక తాత్కాలిక జాతీయ స్మారక సంఘాన్ని ఏర్పాటు చేసినది. ఇందుకుమిత్తమై ఏర్పాటు చేయబడిన నిధికి ఉదారంగా విరాళాలు ఇవ్వాలనీ పబలకు విజ్ఞప్తి కూడా చేసినది.

కమిటీలో శ్రీ బి. గోపాలరెడ్డిగారు కూడా ఒకరు. నిధిపేరు 'మౌలానా ఆజాద్ స్మారకనిధి'. శ్రీ మొరార్జీ దేశాయి కోశాధికారిగా ఉంటారు.

హైదరాబాదు, మార్చి 7

మౌలానా ఆజాద్ మృతికి సంతాపం తెలుపటానికిగాను ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో మార్చి 9వతేదీసాయంత్రం ఒకబహిరంగ సభ జరుగనున్నది. గవర్నర్ శ్రీ సర్దార్ అధ్యక్షత వహిస్తారు. ముఖ్య మంత్రి శ్రీ సంజీవరెడ్డి తదితర ప్రముఖులు ప్రసంగిస్తారు.

త్వరలో చంద్రలోకానికి రాకెట్

మాస్కో, మార్చి 7

టిగ్రాన్ మెల్కుమోవ్ అనే సోవియట్ శాస్త్రజ్ఞుడు "వైమానిక వార్తలు" అనే పత్రికలో రాకెట్‌ల గురించిన ఒక వ్యాసంలో యిలా వ్రాశాడు: "మనమిప్పుడు భూమ్యాకర్షణ శక్తిని అధిగమించి, విశ్వాంతరాళంలోకి వెళ్ళడానికి అవసరమైన వేగాన్ని చాలవరకు సాధించాము. కాబట్టి త్వరలో చంద్రలోకానికి రాకెట్‌ను పంపడం, లేదా దానిచుట్టూ తిరిగేటట్టు చేయడం సుసాధ్యం. అంతరిక్షయానానికి ముందుగా అతి ముఖ్యమైన ఇంధనం సమస్యను పరిష్కరించవలసి వుంది. భూమి వాతావరణానికి అయట సౌరశక్తిని ఉపయోగించడం సాధ్యమవుతుంది. దీనితో పాటు ఇంటర్ న్యూక్లియర్ శక్తిని కూడా వినియోగించవచ్చును. ఈ విషయంలో యింకా పరిశోధనలు జరగాలి. శక్తినిచ్చే అతి తేలికయిన పదార్థాలు (పదార్థం కాకపోతే ప్రోటోన్ న్యూక్లియర్ రియాక్షన్‌ను ఉపయోగించడం మొదలుపెడితే) కనుక్కోవడం మొదలుపెట్టాలి.

ఓకే ఫిల్ముతో నాల్గు షాట్స్ తీసే కెమెరా

మాస్కో, మార్చి 7

పూర్తి ఫీచర్ ఫిల్ముని తీయడానికి ప్రామాణిక పరిమాణం గల 9,760 అడుగుల ఫిల్ము అవసరమైనట్లయితే సోవియట్ దేశంలో కనిపెట్టబడిన ఒక కొత్త ఫిల్ము కెమెరాతో దానిని 975 అడుగుల (16 మిల్లీ మీటర్ల) ఫిల్ముతోనే తీయవచ్చును. దీనిని వెనిదిక్ట్ బిగలోవ్ అనేనిపుణుడు డిజైన్ చేశాడు.

ఈ కెమెరాలో ఫిల్ము ఒక కొత్త పద్ధతిలో కదులుతుంది. దీనివల్ల ఒకే ఫ్రేములో నాలుగు షాట్స్ తీయవచ్చును. ప్రపంచంలో ఇలాంటి కెమెరా యింతకు ముందు లేదు.

కొత్త పన్నులు అనివార్యం

హైదరాబాద్, మార్చి 7

బడ్జెట్ ప్రసంగంలో కొత్త పన్నులకు సంబంధించిన ప్రతిపాదనలు వేటినీ చేయకపోయినప్పటికీ వాటిని విసర్జించటం మట్టుకు ఏమీ జరుగలేదనిఆర్థికమంత్రి శ్రీ గోపాలరెడ్డిగారు నేడు రాష్ట్ర అసెంబ్లీలో బడ్జెట్‌పై చర్చకుసమాధానమిస్తున్న సందర్భంలో అన్నారు.

త్యాగాల నుంచి అంటే అదనపు పన్నులనుంచి తప్పించుకోవటం ప్రస్తుత పరిస్థితుల్లో అసాధ్యం అని చెప్పి, రాష్ట్ర ద్వితీయ ప్రణాళికకు అవసరమైన 170 కోట్లను రాబట్టుకోవటానికిగాను వచ్చే మూడేళ్ళలో పెద్ద పన్నులు అని వార్యం అని ఆయన అన్నారు.

"మనం అంతా ఇప్పుడు ప్రణాళిక గుప్పిట్లో చిక్కుకొని ఉన్నాం. ఇంకా ఎంత త్యాగం అవసరంకావలసి ఉన్నా భరించక తప్పదు" అన్నారు శ్రీ రెడ్డిగారు.

జైపూర్‌లోని సంస్కృత ప్రాత్రపతులు

ఆస్ట్రియా విదేశాంగమంత్రి ఆసక్తి

జైపూర్, మార్చి 7

ఆస్ట్రియా విదేశాంగమంత్రి డాక్టర్ వియోపాల్డ్ ఫిగిల్ ఢిల్లీనుంచి నేటిఉదయం విమానంలో ఇక్కడికి వచ్చారు. విమానాశ్రయం వద్ద ముఖ్యమంత్రి శ్రీ సుఖాడియా తదితరులు ఆయనకు స్వాగతం ఇచ్చారు. తర్వాత డాక్టర్ ఫిగిల్ ఇక్కడికి పదుమైళ్ళ దూరంలో ఉన్న అంబర్ భవనాన్ని దర్శించారు. జైపూర్‌లోని సిటీ భవనానికి వెళ్ళి సంస్కృతం, పర్షియా భాషలలో ఎంతో అపురూపం అని చెప్పుకోవదగిన పురాతన ప్రాత్రపతులను ఎంతో ఆసక్తితో ఆయన చూశారు.

దేశీయ వైద్యానికి ప్రోత్సాహం

ద్వితీయ ప్రణాళికలో కోటి రూపాయల కేటాయింపు

న్యూఢిల్లీ, మార్చి 7

ఆయుర్వేదం, యునానీ, హోమియోపతి, ప్రకృతి చికిత్స మొదలైన దేశీయ వైద్య విధానాలను అభివృద్ధి పర్చటానికిగాను ద్వితీయ ప్రణాళికలో కేంద్ర ప్రభుత్వం కోటి రూపాయలు కేటాయించినట్టు కేంద్ర ఆరోగ్య మంత్రిత్వశాఖ నేడు వెలువరించిన ఒక ప్రకటనలో వివరించ బడినది.

శ్రీనగర్‌లో సభలు, ఊరేగింపులపై నిషేధం

శ్రీనగర్, మార్చి 7

శ్రీనగర్ జిల్లాలో రేపటినుండి సభలు, ఊరేగింపులు జరగకుండా నిషేధం విధించటానికి వీల్లేదని జమ్మూ కాశ్మీర్ ప్రభుత్వం నేడు ఒక నిషేధాజ్ఞను జారీ చేసింది.

రుమేనియా రాజు ఆగమనం

ఢిల్లీలో ఘనస్వాగతం

న్యూఢిల్లీ, మార్చి 7

రుమేనియా ప్రధాని శ్రీ జోర్జ్ గియోర్గియు డెజ్ నేటి మధ్యాహ్నం ఇక్కడికి వచ్చినప్పుడు ఢిల్లీ విమానాశ్రయంలో సకల రాజలాంఛనాలతో ఆయనకు ఘనస్వాగతం ఇవ్వబడింది. శ్రీ జోర్జ్ గియోర్గియు డెజ్ విమానంనుంచి దిగిన వెంటనే వెనువెంటనే తదితర కేంద్రమంత్రులు ఆయన వద్దకువెళ్ళి సాదరంగా ఆహ్వానించారు. తర్వాత సైనిక వందనం జరిగినప్పుడు వందనాన్ని స్వీకరించిన అనంతరం రుమేనియా ప్రధాని ఆయన ఆహ్వానించుటకై విమానాశ్రయం వద్ద గుమిగూడిన ప్రజల వద్దకు వెళ్ళి వారికి ప్రత్యభివందనాలు సమర్పించారు. తర్వాత ప్రధాని నెహ్రూ ఆయనను వివిధ దేశాల రాయబారుల వద్దకు తీసుకొని వెళ్ళి వారందరికి పరిచయం చేశారు. విమానాశ్రయం వద్ద సాగించిన సంభాషణలలో ఉభయ ప్రధానులు ఢిల్లీలో తాము జరుపనున్న సంప్రదింపులు శాంతి రక్షణకు దోహదం చెయ్యగల వన్న ఆశాభావాన్ని వెల్లడించారు.

తర్వాత రుమేనియా ప్రధాని శ్రీ జోర్జ్ గియోర్గియు డెజ్ నెహ్రూతో కలిసి ఉభయ దేశాల పతాకాలతో అలంకరించబడిన వీధులగుండా రాష్ట్రపతి భవనానికి తరలి వెళ్ళారు.

జీవిత చరిత్ర

రుమేనియా ప్రజా రిపబ్లిక్ మంత్రిమండలి అధ్యక్షుడు రుమేనియా ప్రజాస్వామ్యం 1908 లో జన్మించారు. ఆయన రుమేనియా ప్రజోద్యమానికి మార్గదర్శకుడుగా ఉంటూ వచ్చారు.

1932-33 సంవత్సరాలలో తీవ్ర పరిస్థితుల అభివృద్ధికి ప్రజాస్వామ్య పాక్షుల సంరక్షణకై రైల్వే చమురు కార్మికులు సాగించిన ఉద్యమానికి నాయకత్వం వహించారు. అందుకుగాను ఆయనను అరెస్టుచేసి 12 ఏళ్ళ పాటు కఠిన శిక్ష విధించారు. జైలు నుంచి విడుదల అయిన తర్వాత ఆయన హిట్లరు పరిపాలన నుండి దేశాన్ని విమోచించడానికి పోరాటం సాగించారు.

దేశ విమోచనానంతరం ఆయన రుమేనియా కార్మిక జనరలు కాన్ఫెడరేషన్ ఉపాధ్యక్షుడుగాను, రైల్వేశాఖ డైరెక్టరు జనరలుగాను, వాణిజ్య పారిశ్రామిక మంత్రిగాను, మంత్రిమండలి ఉపాధ్యక్షులుగాను పనిచేశారు. 1955 అక్టోబరు నుంచి ఆయన మంత్రిమండలి అధ్యక్షులుగా ఉంటున్నారు.

నెహ్రూతో రుమేనియా ప్రధాని చర్చలు

రుమేనియా ప్రధాని శ్రీ జోర్జ్ గియోర్గియు డెజ్ నేటి సాయంత్రం ప్రధాని నెహ్రూను కలుసుకొని ఆయన ఇంటిలో ప్రస్తుత అంతర్జాతీయ పరిస్థితినిగూర్చి చర్చించారు.

"ఎల్లోరా" బ్రాండ్ సిగరెట్ల ఉత్పత్తిదారులు
ది హిందూ టొబాకో అండ్ సిగరెట్ కం.లి.,
చాలా శ్రేష్ఠమైన వర్జీనియా పొగాకుతో తయారు చేయబడిన తమ
"స్టేట్స్‌మన్"
సిగరెట్లు మార్కెట్టులో ప్రవేశపెట్టారు. వెంటనే కొనండి!
ప్యాకెట్టు ఖరీదు 10 నయాపైసలు లేదా అణాలు

హేవిళంబినామ సంవత్సరం
శనివారం, మార్చి 8, 1958
ఫాల్గుణ బహుళ తదియ
తదియ సా॥ 5-51
హస్త ఉ॥ 6-20, చిత్త తె॥ 4-41
వర్జ్యం మ॥ 1-47 మొ॥

ఆంధ్రజనత

శనివారం, మార్చి 8, 1958

విద్యారంగం

విద్యారంగంలో ప్రస్తుతం ఏ విషయం చూసినా కొరతగానే ఉన్నది. విద్యార్థుల సంఖ్య ఐతే రోజురోజుకు పెరుగుతున్నది గాని విద్యా సంస్థల సంఖ్యలో మట్టుకు పెరుగుదల లేదు.. అందు మూలంగా విద్యా సంస్థలలో సమ్మర్దం ఎక్కువై అధ్యాపకులు ప్రత్యేక శ్రద్ధ వహించటానికి వీలు లేక విద్యా ప్రమాణాలు పడిపోతున్నవి. 1946-47 మధ్య విద్యార్థుల సంఖ్య 24,000 ఉంటే 1957 లో అది 7,50,000 వరకు పెరిగినది. ఇందులో వైద్య విద్యార్థుల సంఖ్యగాని, సాంకేతిక విద్యార్థుల సంఖ్యగాని తేర్పబడలేదు. విద్యా సంస్థల విషయంలో కూడా ఏదేళ్ళ కితం దేశంలో వాటి సంఖ్య 532 వరకు ఉంటే 1956లో అది 746 మాత్రమే.

ఈ కొరతకు తోడు సమర్థులైన అధ్యాపకుల విషయంలో కూడా దేశంలో ఈ నాడు బోలెడంత కొరత ఏర్పడుతున్నది. ఆర్థికంగా అంత ఆకర్షవంతమైన ఉద్యోగాలు కాక పోవటం వల్ల మేధావులైన వారు వాటి వోలికి రావటంలేదు. విద్యా ప్రమాణాలు పడిపోవటానికి సమ్మర్దానికితోడు ఇదికూడా ఒక కారణమే.

ఇవన్నీ ఇలా ఉండగా విద్యార్థులలో క్రమశిక్షణా రాహిత్యం మరొక పెద్ద సమస్య. ఒక లోపానికి మరొక లోపం తోడై విద్యార్థులలో అశాంతి నానాటికి హెచ్చి పోతున్నది. విద్యా సంస్థలలో విద్యార్థుల రద్దీ ఎక్కువ కావటమే దీనికి ముఖ్య కారణం అని యూనివర్శిటీ గ్రాంట్స్ కమిషన్ అంటున్నది. ఇది కొంత వరకు నిజమే. ఐతే పూర్తి నిజం మట్టుకు కాదు.

విద్యార్థులను చక్కదిద్దవలసిన ఉపాధ్యాయులు. ఆర్థికంగా వారు సంతృప్తులై ఉంటేనే తప్ప కర్తవ్యభారాన్ని నిర్వహించటంలో వారు కృత కృత్యులు కాలేరు. ఈ విషయం అంతా అంగీకరిస్తున్నదే. ఐతే క్రియలోమట్టుకు ఏదీ జరగటంలేదు. అందువల్లనే సమర్థులైనవారు అధ్యాపక వృత్తి వైపు ఆకర్షించబడటం జరగక విద్యా ప్రమాణాలు రోజు రోజుకు పడిపోతున్నవి.

యూనివర్శిటీ గ్రాంట్స్ కమిషన్ వారు మొన్నటి టను వెలువరించిన తొలి అధికార నివేదికలో పై విషయాలన్నిటినీ పేర్కొని విద్యా రంగాన్ని ప్రస్తుతం ఎదుర్కొంటున్న ఈ దుస్థితి పోవాలంటే ఉపాధ్యాయుల ప్రారంభ వేతనాలు, జీతాల స్కేళ్ళను హెచ్చించాలని సూచించారు. ఇది ముమ్మాటికీ సంతోషించవలసిన విషయమే. ఐతే కేంద్ర ప్రభుత్వం దీనిని ఎంతవరకు అమలు పరుస్తుందన్నదే అసలు సమస్య. విద్యా స్థాయిని పెంపొందించకుండా దేశ పునర్నిర్మాణానికి సంబంధించినమనం చేయగలిగినదిఏమీ ఉండదు. ఒకవేళ సాధ్యం అనుకొన్నా, అనుకొన్నపలితాలను రాబట్టుకోవటంబహుకష్టం. ద్వితీయ ప్రణాళికనిర్వహణకు ఆర్థికసంపత్తి ఒకసాధనం ఐతే విద్యా సంపత్తికూడా అనివార్యమైన సాధనం. సమర్థులైన నిపుణులు లేకపోతే పథకాలేవీ ముందుకు సాగవు. ప్రణాళికను ఎదుర్కొంటున్న ముఖ్యసమస్యలలో ఇదికూడా ఒకటి. ఐతే ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే ప్లానింగ్ కమిషన్ వారు గుర్తించారో లేదో లేక మరేకారణాల వల్లనోగాని యూనివర్శిటీ గ్రాంట్స్ కమిషన్ కోరిన ధనాన్ని రూ. 5.14 కోట్ల నుంచి 4.17 కోట్లకు తగ్గించేశారు. (ఈ విషయాన్ని గ్రాంట్స్ కమిషన్ వారేతమ నివేదికలో పేర్కొన్నారు) ఈప్రకారం చూసినట్లయితే ద్వితీయ ప్రణాళిక మొత్తం వ్యవధికాలంలో విద్యారంగం నిమిత్తం కేటాయించిన రూ. 27 కోట్లను ప్లానింగ్ కమిషన్ ముట్టజెప్పుతుందన్నది సందేహించవలసినవిషయమే. ఉపాధ్యాయుల జీతాలను హెచ్చించాలని యూనివర్శిటీ గ్రాంట్స్కమిషన్ వారుసిఫార్సు చేసిననప్పటికీ కేంద్రప్రభుత్వం దానిని ఎంతవరకు అమలు పర్చగలదో లేదో సందేహించటానికిఇదే ముఖ్య కారణం. ఐనప్పటికీ వేచిచూడాలి

సగం మంత్రి, పూర్తి మంత్రి

బెంగుళూరు, మార్చి 6

మైసూర్ శాసనసభలో ఈ రోజున ప్రశ్నోత్తరాల సమయంలో శ్రీ జి. శివప్ప (కాంగ్రెస్) గారు అడిగిన ఒక ప్రశ్నకు ఒక ఉపమంత్రిగారు సమాధానమిస్తుండగా ఆ సభ్యుడు లేచి రేపు "పూర్తి" మంత్రి సభకు రానున్నారు గనుక ప్రశ్నను రేపటికి వాయిదావేయాలని స్పీకర్ను కోరటంతో కొంత చమత్కారం జరిగినది.

శ్రీ సి.జె. ముక్కన్నప్ప (స్వతంత్ర) "పూర్తి" మంత్రెవరు, సగం మంత్రెవరు అని స్పీకర్ నడిగారు (నవ్వు.)

స్పీకర్: "నాకు పూర్తి మంత్రి, సగం మంత్రి ఎవరో తెలియదు. నాకు మంత్రి, ఉపమంత్రి మాత్రమే తెలుసు. ఉపమంత్రి ఏదైనా ప్రశ్నకు సమాధానమిస్తే అది మంత్రిగారు ఇచ్చినట్లే భావించాలి."

శ్రీ శివప్ప (తిరిగి మాట్లాడుతూ) 15 నాడు జరిగిన లారీల ప్రమాదంలో ఎవరైనా మరణించారా అని అడిగియుండిరి. దానికి ఉపమంత్రి ఒకరు మరణించారని సమాధానమిచ్చారు. తర్వాత శ్రీ శివప్ప అనేక అనుబంధ ప్రశ్నలడిగారు. కొన్నిటికి ఉపమంత్రి నోటీసు కావాలని కోరారు. అప్పుడు శ్రీ శివయ్య "సరే నేను పూర్తి మంత్రిగారిని అడుగుతాను" అని అన్నారు.

ఏప్రిల్ 5లోగా ఉపాధ్యాయుల కోర్కెలు తీర్చాలి

ఉపాధ్యాయుల సంఘం తీర్మానం

హైదరాబాద్, మార్చి 7

హైదరాబాదు రాష్ట్ర ఉపాధ్యాయ సంఘ అత్యవసర సర్వసభ్య సమావేశం మార్చి 2 వ తేది మధ్యాహ్నం సెంట్రల్ ప్రైమరీ స్కూలు గోషామహాలులో జరిగినది. శ్రీ వి. పి. రామచారాయులుగారధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో సంఘం యొక్క క్రొత్త నియమావళి ఆమోదించబడిందని రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ ఫలితంగా మారిన పరిస్థితుల కనుగుణ్యంగా సంఘ నియమావళి మార్పు చేయవలసి వచ్చినదని, క్రొత్త నియమావళి ముసాయిదాలను ప్రవేశపెడుతూ శ్రీ బి. యల్. శాస్త్రిగారన్నారు. మారిన నియమావళిని బట్టి ఇకముందు నుండి ఈ సంఘం "ప్రభుత్వోపాధ్యాయ సంఘం. ఆంధ్రప్రదేశ్" అని వ్యవహరింపబడగలదు.

కార్యాచరణ సంఘ నివేదిక చర్చకు వచ్చినది. దీర్ఘమైన చర్చలు జరిగిన అనంతరం ఒక తీర్మానం చేసి ఉపాధ్యాయుల కోర్కెలను ప్రభుత్వం ఏప్రిల్ 5వ తేదీలోగా అంగీకరించని పక్షంలో తీవ్రచర్యలు తీసుకొనబడగలవని హెచ్చరిక చేయబడినది.

(ఉపాధ్యాయుల తీర్మానాల వివరాలను "ఆంధ్రజనత" ఇంతకుముందే ప్రచురించినది.)

ఉపాధ్యాయుల కోర్కెలు ఈ క్రింది విధంగా ఉన్నవి:

1. దిగువ వివరాలకు లోబడి, మాజీ హైదరాబాదు రాష్ట్రం లోని అర్హతలను, యోగ్యతలను అనుసరించి ఉపాధ్యాయులకు వెంటనే హైదరాబాదు స్కేళ్ళలో ప్రమోషను లివ్వవలెను.

(అ) 42-54 గ్రేడు పొందుటకు మేట్రిక్యులేషన్ పరీక్ష యోగ్యత నిర్బంధం చేయరాదు.

(ఆ) మెట్రిక్యులేషన్ పరీక్ష ప్యాసైనను శాకున్నను మిడిల్ స్కూలింగు పొందిన ఉపాధ్యాయులకు 54-98 1/2 గ్రేడులో ప్రమోషను లివ్వవలయును

(ఇ) 54-98 1/2 గ్రేడులో ప్రమోషను పొందుటకు మెట్రిక్ స్కూలింగు పొందినవారై అర్హులు కాగలరని ఇటీవల విద్యాశాఖ జారీచేసిన సర్క్యులర్ ఉపసంహరించుకోవలెను.

(ఈ) మెట్రిక్ స్కూలింగు పొందినవారికిని, ఇంటర్మీడియట్ ప్యాసైనవారికి 81-130 గ్రేడు ఇవ్వవలెను.

(ఉ) ఇంటర్మీడియట్ స్కేండ్ ఉపాధ్యాయులకును, బి. ఏ. ప్యాసైన ఉపాధ్యాయులకును గ్రేడైన 130-190 ఇవ్వవలెను. ఈ గ్రేడు పొందుటకు బి. ఏ. స్కేండ్ కావలెనను నిబంధన పెట్టబోవుచున్నారమని తెలియవచ్చినది. ఆ నిబంధన పెట్టరాదు.

(ఊ) బి. ఏ. స్కూలింగు పొందినవారికి 154-275 గ్రేడు ఇవ్వవలెను.

2. తెలంగాణాలోని నాన్ గెజిటెడ్ ఖాళీలను, రెండవ క్లాసు గెజిటెడ్ ఖాళీలను ఈ ప్రాంతపు నాన్ గెజిటెడ్ ఉపాధ్యాయులకు మాత్రమే ప్రమోషనులిచ్చి భర్తీచేయవలెను. ప్రాంతీయేతరులను తొలగించవలెను.

3. ఒక్క ప్రమోషను మరకుకాక, వారివారి యోగ్యతల ప్రకారం గ్రేడులు, ప్రమోషను లిచ్చి పరకు పూర్తి రక్షణ ఇవ్వబడవలెను.

4. ఆంధ్ర-తెలంగాణా ఉపాధ్యాయుల ఉద్యోగాల విలీనీకరణమును ఆపి తెలంగాణా ఉపాధ్యాయులను యథాతథంగా ఉంచవలెను.

5. ప్రమోషను లభించుటకు నవంబరు 1956కి పూర్వం మూడేండ్ల సర్వీసుండవలెనను నియమం తొలగించి, ఆ నాటికిపూర్వం భాళీ పదవులలో నియమింపబడిన వారందరూ ప్రమోషనులకర్హులగునట్లు ప్రకటింపవలెను.

6. తెలంగాణా స్కేళ్ళలో ఏర్పడిన ఈ ప్రాంతపు ఉపాధ్యాయుల కందరికీ వారివారి యోగ్యతలనుబట్టి ప్రమోషనులు వచ్చువరకు క్రొత్తగా ఆంధ్ర గ్రేడ్లలోని నియామకాలు జరుగరాదు.

7. 1961 వరకు తెలంగాణా ఉద్యోగాలలో ప్రాంతేతరులను నియమింపరాదు.

8. హైద్రాబాదు ప్రభుత్వ వార్డానం ప్రకారం 30-42 గ్రేడు తక్షణమే రద్దుచేసి ఆ స్థలాలను ఉచితమైన పై గ్రేడ్లలోనికి మార్చవలెను. ఏ ఈ గ్రేడులో నియమింపబడుట ఉపాధ్యాయులకు అవమానకరం. ప్రస్తుతం ఈ గ్రేడ్లలో ఉన్నవారికి పై గ్రేడ్లలో ప్రమోషనులివ్వవలెను.

9. ఇక ముందు ఉపాధ్యాయులను, యోగ్యతకల తగిన గ్రేడుకన్న తక్కువ గ్రేడులో నియమింపరాదు.

10. వేలాదిగా, ఏండ్ల తరబడి పడి ఉన్న జీతాల, ఇంక్రిమెంట్లు, టి.ఏ.ల బకాయిలు నియమిత కాలంలో పరిష్కారం చేయవలెను. అవసరమైతే అందుకై ఈ యేడు బడ్జెటులో ప్రత్యేకమైన పద్దు కేటాయించాలి.

11. ఉపాధ్యాయులందరికీ, ఎక్కడ పనిచేస్తున్న వారైనా సరే నెల మొదటి తేదీన జీతాలు దొరుకు ఏర్పాట్లు చేయవలెను.

12. రెండవ సంవత్సరం బేసిక్ శిక్షణ పొందుతున్న ఉపాధ్యాయులకు కరువు భత్యం, ఇంటి అద్దె ఇవ్వవలెను.

13. ప్రాంతీయ భాషల పరీక్షలలో ఉత్తీర్ణులవడానికి గడువు మరికొన్ని వారాలకు పొడిగించవలె ఇంక్రిమెంట్లు అపకుండా.

జిల్లా తాలూకా కార్యాచరణ సంఘాలు

కొంది కార్యాచరణ సంఘం ఎప్పటి కప్పుడూ ఇచ్చే ఆదేశాలను అమలు పరచడానికి జిల్లా తాలూకా కార్యాచరణ సంఘాలను నెలకొల్పనిశ్చయించబడెను.

విద్యానిలయం

విద్యా వైజ్ఞానిక కార్యకలాపాలు ఎక్కువగా జరుపడానికి, విద్యారంగంలో పరిశోధన నిర్వహించడానికి, ఇతర విద్యా విషయాలు నిర్వహించడానికి ఉపాధ్యాయ సంఘానికనుబంధంగా ఒక హైదరాబాదు విద్యానిలయము నెలకొల్పవలెనని కూడా తీర్మానింపబడినది.

కార్యదర్శి వందన సమర్పణతో సమావేశం ముగిసినది.

అసెంబ్లీ ప్రశ్నోత్తరాలు:

నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్మాణం కుంటుపడదు

ప్రభుత్వ హామీ

హైదరాబాదు, మార్చి 7

ఏ కారణంచేత నేకాని నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్మాణ కార్యక్రమం కుంటుపడటమనేది ఎంతమాత్రం జరగదని రాష్ట్ర అసెంబ్లీలో ప్రభుత్వం ఈరోజున హామీ ఇచ్చినది.

అసెంబ్లీ ప్రశ్నోత్తరాలలో ఈరోజున నాగార్జునసాగర్ ప్రాజెక్టు ప్రధాన స్థానాన్ని ఆక్రమించినది. ప్రాజెక్టు నిర్మాణ కార్యక్రమాన్ని గురించి అనేకమంది సభ్యులు ప్రశ్నల వర్షాన్ని కురిపించారు. ఈ సుదర్భాన్ని పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్మాణ కార్యక్రమం ఏకారణంచేతనైనా కుంటుపడే ప్రమాదం ఎంత మాత్రం లేదని హామీ ఇచ్చినది.

ఈ ప్రాజెక్టును ద్వితీయ ప్రణాళిక యొక్క మూలస్వరూపంలోనుంచి తొలగించటం జరగలేదని ప్రభుత్వ వర్గాలవారు ప్రకటించారు. కాని ప్రతిపక్ష సభ్యులుమాత్రం ఇటీవల లోక్సభలో ప్రణాళిక మూలస్వరూపాన్ని వివరిస్తూ చేయబడిన ఒక ప్రకటనలో నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఎక్కడా గోచరించలేదని అన్నారు.

అప్పుడు రెవెన్యూమంత్రి శ్రీ కళా వెంకటావు జోక్యం కలుగజేసుకొని సమాధానమిస్తూ లోక్సభలో చేయబడిన ప్రకటనలో విదేశమారక ద్రవ్యం అవసరమయ్యే ప్రాజెక్టులే చేర్పబడియుండవచ్చునని అన్నారు. నాగార్జునసాగర్ ఆనకట్ట రాళ్తో కట్టబడుతున్నది మరో ఐదేళ్ళ వరకు దీనికి విదేశమారక ద్రవ్యం అవసరం లేదు, అందుచేత నిధులు లేవనే నెపంతోనే కాని, విదేశమారక ద్రవ్యం లేదనే నేపంతోకాని నాగార్జున సాగర్ ప్రాజెక్టు నిర్మాణం వెనుకవేయటం జరుగుతుందనే భయం అనవసరమని శ్రీ కళా అన్నారు.

కేంద్రం కేటాయింపు తగ్గలేదు

ఆరంభంలో ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ ఇరిగేషన్ మంత్రి శ్రీ తె. వి. నర్సింగ్రావుగారు నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు కేంద్రం కేటాయించే మొత్తంలో తగ్గింపు జరగలేదని అన్నారు. అంతేకాక 1957-58 సంవత్సరంలో ఈ ప్రాజెక్టు కోసం ఇవ్వదలచిన ఋణసహాయాన్ని 5-5 కోట్ల నుంచి 8-5 కోట్లకు అంటే ఒక కోటి రూపాయలు పెంచబడినదని మంత్రిగారు అన్నారు. ఋణ సహాయాన్ని హెచ్చించాలని నాగార్జునసాగర్ ప్రాజెక్టు కంట్రోలు బోర్డువారు కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ద్వితీయ ప్రణాళికలో ఈ ప్రాజెక్టుపైన 82 కోట్ల రూపాయలు ఖర్చుచేయ నిర్ణయించబడినది. ప్రథమ దశలోనే ఈ ప్రాజెక్టు నుంచి కొన్ని ప్రాంతాలకు నీటి సంపరా సౌకర్యం లభించగలదని ఆశించబడుతున్నది అని కూడా శ్రీ వి. అన్నారు.

మరొక ప్రశ్నకు సమాధానమిస్తూ శ్రీ తె.వి. నాగార్జునసాగర్ ప్రాజెక్టును జాతీయ పథకాలలో చేర్చి తమ నిర్వహణలోకితీసుకోవాలని కేంద్రాన్ని కోరటం జరుగలేదని తెలిపారు. కేంద్ర ఇరిగేషన్ మంత్రి ఇటీవల నాగార్జునసాగర్ ప్రాజెక్టు ప్రాంతాన్ని సందర్శించినప్పుడు అలా చేయడానికి అవకాశమున్నదా అనే విషయంపై ముఖ్యమంత్రి ఆయనతో చర్చలు జరిపారు.

జాతీయ ప్రాజెక్టు అంటే ఏమిటి?

ఇతర ప్రశ్నలకు మధ్యలో జోక్యం

అసెంబ్లీ ప్రశ్నోత్తరాలు:

ఆంధ్ర నృత్య సంప్రదాయాల శిక్షణ కేంద్రం

చిక్కడపల్లిలో భవన నిర్మాణ సన్నాహాలు

హైదరాబాద్, మార్చి 6

ఆంధ్రప్రదేశ్ నృత్యసంప్రదాయాల శిక్షణ కేంద్రానికిగాను చిక్కడపల్లిలో ఒక భవనాన్ని నిర్మిస్తున్నట్లు నృత్యాని కేతనం డైరెక్టరు శ్రీ నటరాజ రామకృష్ణగారు ప్రకటిస్తున్నారు.

ఈ భవనానికి శ్రీ శివశంకరరాజా పి|బవరి శివతేదీన శంకుస్థాపన చేశారు శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించడానికి రాష్ట్రపతి డా॥ రాజేంద్ర ప్రసాద్ను ఆహ్వానించాలని సంస్థపాలక వర్గం సంకల్పిస్తున్నది.

ఈ సంస్థ సహాయార్థం శ్రీ నటరాజ రామకృష్ణ శిష్యురాలైన ప్రసిద్ధ నర్తకి శ్రీమతి వి. సుమతి నృత్య ప్రదర్శనం మార్చి 14వ తేదీన సూర్యాపేట కృష్ణా టాకీస్లో జరుగుతుంది. శ్రీమతి రాష్ట్రపతి సమక్షంలో నృత్యం చేసి ఆయన మన్ననలు పొందింది. యావద్భారత పోటీలలో ఈమెకు ప్రథమ బహుమానాలు చేకూరినవి.

ఈ నృత్య ప్రదర్శనానికి అధ్యక్షత వహించడానికి ఆంధ్ర ప్రదేశ్ స్థానిక స్వపరిపాలన శాఖమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డిగారు దయతో అంగీకరించారు.

తెలంగాణా సంగీత నాటక కళా సమితి

సూర్యాపేటలో నూత్న కార్యవర్గం ఎన్నిక

గోరంట, మార్చి 4

జనవరి నెలలో రూపొందించబడిన "తెలంగాణా సంగీత నాటక కళా సమితి" ప్రథమ సమావేశం గత నెల 21వ తేదీ త్యాగరాజోత్సవాలలో జరిగి ఈ క్రింది కార్యవర్గమును ఏకగ్రీవంగా ఎన్నుకోనైనది. అదేగాక తెలంగాణా సమితి కార్యక్రమాన్ని విస్తరింపజేస్తూ ఏప్రియల్ నెలలో తెలంగాణా ప్రాంత కళాకారుల మహాసభ జరుపుటకు, ఈ లోగా సభ్యత్వం పూర్తి గావించుటకు, తెలంగాణాకు చెందిన ప్రతి తాలూకా ప్రాంతంనుండి ప్రాతినిధ్యం విధిగా రూపొందించి లలితకళల కళాకారుల సమీకరించి, సంఘటిత పర్చుటకు ఏకగ్రీవంగా తీర్మానాలు గావించబడినవి.

యం. సీతారామానుజాచార్యులు (అధ్యక్షులు) (ఆం. ప్ర. సంగీత పరిషత్తు సభ్యులు). ఇటికాల నీలకంఠరావు, టి. వెంకటేశ్వర్రావు, గులాం జబ్బార్ సాహెబ్ ఉపాధ్యక్షులు, యన్.సి. రామానుజాచార్యులు (కార్యదర్శి), ఏ రామమోహన్ శర్మ, జి.కె. మూర్తి, టి.యస్.యన్. శర్మ (సహాయ కార్యదర్శులు), 20 మంది కార్యవర్గ సభ్యులతో కూడిన కమిటీ ఎన్నికయినది. మరి కొందరికి గౌరవ సభ్యులుగ కూడా స్వీకరించడం జరిగింది. — స్వ.వి.

కొచ్చిన్ స్టేట్స్ క్లబ్బుపై హైదరాబాద్ విజయం

క్విలన్, మార్చి 6

ఉన్ని స్మారక ట్రాఫీకోసం ఇక్కడ జరుగుతున్న యావద్భారత ఫుట్ బాల్ టూర్నమెంటులో హైదరాబాద్ నగర పోలీసు జట్టు నేటి సాయంకాలం కొచ్చిన్ స్టేట్స్ క్లబ్బును 4-1 గోల్సుతో ఓడించింది. రేపు హైదరాబాద్ నగర పోలీసులు మొదటి సెమీఫైనల్సులో తంజావూర్ యునైటెడ్ క్లబ్బువారితో ఆడుతారు.

విజయవాడ సంస్కృత పాఠశాల

తృతీయ వార్షికోత్సవం

విజయవాడ, మార్చి 6

విజయవాడ సంస్కృత పాఠశాల తృతీయ వార్షికోత్సవం మార్చి 1 వ తేదీ సాయంత్రం 4-30 కు హిందూ హైస్కూలులో శ్రీ వేదుల వెంకటరాము సోమయాజులవారి అధ్యక్షతన జరిగింది.

పార్థనానంతరం అధ్యక్షులవారు తమ ప్రారంభోపన్యాసంలో సంస్కృత భాష అన్ని భాషలకూ మూలమని చెప్పుచూ, తద్భాషా ప్రచారానికి పాఠశాలోపాధ్యాయు లార్గురు బద్ధకంకణులు కావడం సంతోషదాయకమన్నారు. సర్వమంత్రతంత్రౌషధములన్నియు గీర్వాణవాణిలో గ్రంథితములై ఉన్నవనీ, ఈ భాష సజీవమైన భాష అనడానికి తద్భాషలో గ్రంథితమైన గ్రంథాలన్నీ ఇతర భాషలలోనికి అనువదించబడి ఉండడమే తార్కాణమని శ్రీ సోమయాజులవారు చెప్పుచూ కేంద్ర ప్రభుత్వం ఈ భాషకు ఇతోధిక ప్రాముఖ్యం ఇవ్వగలదని ఆశించారు.

శ్రీ జటావల్లభుల పురుషోత్తంగారు ప్రసంగిస్తూ ఆదికవి వాల్మీకి క్రౌంచమిథునపు జంటలో చనిపోయిన మగనిగూర్చి విలపించుదృశ్యము కరుణామయమై ఉండడమేగాక సలస్కృత వాణి నిబద్ధమై శోకమే శ్లోకమౌట గమనార్హమని అన్నారు. పురాణాలన్నీ మానవుని దిద్దడం మాత్రమేగాక మోక్షానికి లభ్దికి మార్గదర్శకములగుట గూడా భారతీయుల అదృష్టమే అన్నారు: కేంద్రంలోనూ, రాష్ట్రాలలోనూ అక్కడక్కడ సంస్కృతం బోధనాభాషగా ఉండాలని సంస్కృత కమీషను నిర్ణయించి, అట్టి సలహా యివ్వడం జరిగిందని శ్రీ పురుషోత్తంగారు చెప్పుచూ, రాష్ట్రపతి రాజేంద్రుడుసైతం ఉపలాలితమైన ఈ భాషా దోష ఉన్నత స్థితికి రాగలదని ఆశించారు.

శ్రీ సోమయాజుల పురుషోత్తంగారు ప్రసంగిస్తూ పూర్వమీ భాషకు స్త్రీలలో అధిక ప్రచారంలో ఉన్నట్లు కనిపించుచున్నదని అన్నారు. కాని భారత వీరులను ప్రసన్నించే భారతమాత సంస్కృతమై విరాజిల్లుట మిక్కిలి ముదావహమన్నారు. బాలికా హృదయ క్షేత్రములలో ఈ భాషా బీజములను నాటుట కాని ఉన్నత వృత్తములకు కందములుకాగలవన్నారు. తమతమ భేదముల వీడి అందరినీ చిత్తూరు పరిషత్తు కంపుటయు, విశ్వ పరిషత్ పరిషత్తుకంపుటయు సంతోషదాయకమన్నారు. వేతనాపేక్షలేక సంస్కృత భాషా ప్రచారానికి నడుముకట్టిన అర్హులు ఉపాధ్యాయులను ఆయన అభినందించారు.

శ్రీ నేతి సుబ్బరాయ శాస్త్రిగారు ప్రసంగిస్తూ 20 సంవత్సరాల కృషి ఫలితంగా గుంటూరులో ఆంధ్ర విశ్వవిద్యాలయంవారి అనుమతితో ఒక ప్రాచ్య విద్యాలయం స్థాపించబోతున్నామని చెప్పుతూ అట్టి కళాశాలను స్థాపించడానికి విజయవాడ పౌరులు యత్నం చేయాలని కోరుతూ ఈ ఉపాధ్యాయులకు తగు సహాయ సంపత్తి చేకూర్చ ప్రార్థించుచున్నారని అన్నారు.

శ్రీ మొడతాటి నరసింహశాస్త్రి, శ్రీ రామచంద్రుల సుబ్రహ్మణ్యం, శ్రీ వెంపటి లక్ష్మీనారాయణయ్యగారలు సంస్కృత భాషా ప్రాశస్త్యాన్ని పేదర్శనా సూచకంగా సుదీర్ఘోపన్యాసాలు సంస్కృతాంధ్రాలలో చేశారు.

అటుపైన ప్రపంచం సీతారాం, చిలా వి. వి, చినకృష్ణరావు వైలిన్ ఫ్లూట్ వాయించి; చి॥ బొల్లిడి సీతారాం మృదంగం వాయించి శ్రోతలనుఆనంద పరవశులనుగా చేసారు.

అధ్యక్షుల వారు బహుమతులను, యోగ్యతా పత్రాలను పంచిపెట్టి సభను సమాప్తం చేస్తూ భావిభారతమును సంపన్నమై విరాజిల్లు నవడానికి ఈ పాఠశాల తార్కాణమని అన్నారు. 30 మందిలో 28 మంది ఉత్తీర్ణులు కావడం దేశ కళ్యాణానికి సూచకమన్నారు.

శ్రీ కంఠంపాటి గోపాలకృష్ణమూర్తిగారి వందన సమర్పణతో, జాతీయగీతా గానంతో సమాప్తమైనది.

రాష్ట్ర హోంమంత్రి శ్రీ కొండా వెంకటరంగారెడ్డి ఇటీవల అఖిలభారత పారిశ్రామిక ప్రదర్శనంలోని మెట్రో అగర్ బత్తి కంపెనీ స్టాలును దర్శించారు. పై చిత్రంలో మంత్రిగారితో మెట్రో అగర్ బత్తి కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ కె. కె. షరీఫ్ (ఎడమవైపు వారు), మైసూర్ సుగంధ వర్క్స్ ఆర్గనైజర్ శ్రీ ఎ. సలామ్గారలను చూడవచ్చు.

పార్లమెంటు ప్రశ్నోత్తరాలు

గోవా జాతీయులపై అత్యాచారాలు

న్యూఢిల్లీ, మార్చి 7

గోవా జాతీయులను చితక తన్నడం, హత్య చేయడం, ఇతర అత్యాచారాలకు గురిచేయడం జరుగుతున్నదని, క్రిందటి జనవరిలో గోవా జైలు నుంచి బొంబాయికి తప్పించుకుని వచ్చిన శ్రీ ఎమ్ ఎస్. కోర్డే అతని సహచరులు రిపోర్టులు యిచ్చిన మాట వాస్తవమేనా? అనీ, అలా రిపోర్టులు యిచ్చి ఉన్నట్లయితే, వారు వెల్లడించిన ముఖ్య సంఘటనల వివరాలు ఏమిటి? అనీ శ్రీ నవాబ్ సింగ్ చౌహాన్ ప్రశ్నించగా, విదేశాంగశాఖ ఉపమంత్రి శ్రీమతి లక్ష్మి ఎన్.మీనన్ రాజ్య సభలో ఇటీవల ఇలా జవాబిచ్చారు:

"అవును. శ్రీ కోర్డే అతని సహచరులు ఒక ప్రకటన చేశారు. ముఖ్యంగా ఈ క్రింది సంఘటనలు జరిగినట్లు వారు పేర్కొన్నారు:

1. 1955 ఆగస్టు 14 వ తేదీన కృష్ణ పిరోద్కర్ను ఒక చెట్టుకు కట్టివేసి పోర్చుగీసు పోలీసులు అతనిని తుపాకులతో కాల్చి చంపివేశారు.

2. జైలులో ఉండగా దుపారికి వైద్య సౌకర్యాలేమి కల్పించలేదు. బలవంతంగా సమాచారం రాబట్టే నిమిత్తం 1955లో అతని సోదరుడు బాలరాయ మపారిని నానా హింసలకు గురిచేసి చివరకు హత్య చేశారు. మపారిని చాలా ప్రమాద స్థితిలో ఉన్నప్పటికీ అనువత్రికి తీసుకు వెళ్ళలేదు. ఫలితంగా అతను 1957 ఏప్రిల్లో జైలులో మరణించారు.

3. అగ్వాడ్ జైలులో రెండు చీకటి బొట్టాలు ఉన్నాయి ఒకటి 5 1/2'X2 1/2' రెండవది 9'X6' ఉంటుంది. చీటికి మాటికి ఏదో సాకుమీద ఖైదీలను ఈ చీకటి బొట్టాలలో పడేసి ఉంచుతారు.

4. వైద్య సౌకర్యాలు లేవు లేవు జైలు వైద్యుడు 80 ఏళ్ళ వృద్ధుడు దుర్బలుడు. మాట సరిగా వినిపించదు. ఏ వ్యాధివచ్చినా 8 రకాల మాత్రలు వాడుతూ ఉంటారు. అంతకుమించి పోర్చుగీసు ప్రభుత్వం వేరే ఔషధాలు ఏమి సంపరా చేయలేదు. అయితే ఈ వార్తలు ఎంతవరకు యదార్థమైనవో కాపోవిచారించి తెలుసుకోవడం సాధ్యం కాలేదు. కాని పోర్చుగీసు జైళ్ళలో పరిస్థితులు చాలా అసంతృప్తికరంగా ఉన్నాయని సభ్యులు ఎరుగుదురు. ఈ జైళ్ళలో పరిస్థితులు బాగుపరచడానికి మేము సాధ్యమైనంతా చేస్తున్నాము."

గాంధీమహాత్ముని స్మారక చిహ్నం

సవివరమైన పథకాలు, అంచనాలు తయారు చేయబడి, ఆమోదించబడిన తర్వాత, రాజఘాట్ వద్ద గాంధీ మహాత్ముని స్మారక చిహ్న నిర్మాణం ప్రారంభం అవుతుందనీ, అయితే, ఈ పనికి ఒక నిర్ణీత కార్యక్రమం అంటూ ప్రస్తుత దశలో సూచించడం సాధ్యం కాదనీ, ఈ పని యాభైస్తూ పూర్తి కావడానికి సుమారు 5 ఏళ్ళు పట్టవచ్చుననీ, పర్యాటక, భవన నిర్మాణ సరఫరా శాఖ మంత్రి శ్రీ కె.సి. రెడ్డి రాజ్యసభలో ఈవారం శ్రీ మహావీర్ ప్రసాద్కు జవాబుగా తెలియజేశారు.

ప్రభుత్వోద్యోగం లో ఉన్న రచయితలపై నిర్బంధాలు

ప్రభుత్వ సిబ్బంది పుస్తకాలు రచించి అందుకు ప్రతిఫలం స్వీకరించవచ్చునా లేదా నిర్బంధాలున్నాయా? అని యీవారం లోక్సభలో శ్రీ కె.వి. మాలవ్యా అడిగిన ఒక ప్రశ్నకు దేశీయాంగ శాఖలో మంత్రి, శ్రీ బి. ఎన్. దాతార్, నిర్బంధాలు ఉన్నాయి, అని సమాధానం చెప్పారు.

ఆయన ఇంకా ఇలా అన్నారు:

"ప్రభుత్వోద్యోగులు ప్రత్యక్షంగా గానీ పరోక్షంగా గానీ వ్యాపారం చేయరాదనీ, మరో ఉద్యోగంలో ఉండరాదనీ కేంద్ర ప్రభుత్వోద్యోగుల (ప్రవర్తన)ఆయా(1955) లో 12 వ నిబంధన నిర్దేశిస్తోంది పదవి రిత్యా తన పనికి దెబ్బ తగలకపోతే కంగా నైతేనేం. పూర్తిగా నైతేనేం వ్యక్తిగతంగా సాహిత్య, వైజ్ఞానిక, కళాత్మక కృషిలో పాల్గొనవచ్చును కేంద్రప్రభుత్వానికి పై అధికారులు అలా పనికిరాదని అంటే వారు అలాంటి కార్యక్రమాలలో పాల్గొనరాదు"

ప్రభుత్వోద్యోగులు యీ పై కార్యక్రమాల ద్వారా సంపాదించిన ప్రతిఫలంతో కొంత భాగాన్ని ప్రభుత్వానికి అమకట్ట వలసి ఉంటుందని కూడా మంత్రి అన్నారు.

ద్వితీయ ప్రణాళికలో అమలు జ

వాషింగ్‌టన్, మార్చి 6

అమెరికా విడుదలచేసిన రెండవ ఉపగ్రహం కక్ష్యలోకి ప్రవేశించకనే రాలిపోవటం అధ్యక్షుడు ఐసెన్‌హోవర్‌కు అసంతృప్తిని కల్గించినదని వైట్‌హౌస్ సమాచార కార్యదర్శి జేమ్స్ హాగర్టీ ఈ రోజున ప్రకటించారు.

"ఉత్తమమైన పెర్ఫ్యూమర్స్" గా అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనంవారిచే ప్రథమ బహుమతి పొందినది.

METRO AGARBATHI CO. MARK OF RELIABILITY

ఘుమ ఘుమలాడే సుగంధ పరిమళములతో మైమరపించే సుప్రసిద్ధ భారత్ దర్బార్ అగర్ బత్తి ఇరానీ రోజ్, సాగర్ నవరత్న దీపావళిపూజ, మస్కేరీ అగర్‌బత్తి మొదలైన వాటిని ఎల్లప్పుడు ఉపయోగించండి. ప్రతిచోట దొరుకును.

ఆంధ్ర ప్రదేశ్‌కు సోల్ ఏజెంట్లు మెట్రో అగర్‌బత్తి కంపెనీ నిజాంషాహికోట్, హైదరాబాద్ Jamsheed.

చంద్రుని టెంపరేచర్

సోవియట్ దేశంలో పరిశీలనలు

లెనిన్‌గ్రాడ్, మార్చి 7

భూమిమీద 14 1/2 రోజులు చంద్రలోకంలో ఒక రోజుకు సమానం. ఈ రోజుల్లో, సూర్యుని వేడిమి తగిలే ఉచ్చదశలో (మిట్టమధ్యాహ్నం) చంద్రగ్రహంపై ఉష్ణోగ్రత జీరోకుపైన 120 డిగ్రీల సెంటిగ్రేడ్‌నుండి, చంద్రగ్రహపు అర్ధరాత్రి సమయంలో మైనస్ 150 డిగ్రీల సెంటిగ్రేడ్‌వరకూ మారుతూవుంటుందని సోవియట్ శాస్త్రజ్ఞుల పరిశీలనలవల్ల తెలిసింది. డాక్టర్ మార్కోవ్, పుల్కోవో ఖగోళ పరిశోధనాలయపు శాస్త్రవిజ్ఞాన సంఘానికిచ్చిన తన నివేదికలో యీ విషయం తెలియజేశారు.

థెర్మో ఎలిమెంట్స్, సాయంతోనూ, మిరర్ టెలిస్కోప్, రేడియో టెలిస్కోప్‌ల సాయంతోనూ చంద్రుని ఉష్ణోగ్రతలను కొలిపెట్టేరు శాస్త్రజ్ఞులు. చంద్రగ్రహపు పైభాగం, ముఖ్యంగా దాని ఉపరితలం వేడిమిని పీల్చుకోదని యీపరిశీలనలవల్ల తేలింది.

త్వరలో పుల్కోవో పరిశోధనాలయంలో నెలకొల్పబడే ఒక ప్రత్యేక దూరదర్శిని సాయంతో చంద్రగ్రహపు పై పొరయొక్క ఉష్ణోగ్రతను (సుమారు ఒక సెటీమెంటర్‌లోతు వరకూ) కొలపెట్టడం సాధ్యమవుతుంది. —టాస్.

లలిత కళలను ప్రోత్సహించవలసిన ఆవశ్యకత

యాదగిరి కళాకారుల సభలో ఉద్బోధ

యాదగిరి, మార్చి 4

"దేశాభ్యుదయం, జాతి వికాసం కలుగవలెనంటే కళారంగంలో అపారమైనకృషి జరగవలసి ఉంది. కళలు సంస్కృతి పరిపుష్టిగా విలసిల్లినప్పుడే, లోక కళ్యాణానికి, శాంతి అభ్యుదయానికి ఆస్కారం ఏర్పడు తుంది." యాదగిరి దేవస్థానంలో ఏర్పడిన సంగీత సమ్మేళన సందర్భంలో ఆంధ్రప్రదేశ్ సంగీత అకాడమీ సభ్యులు, శ్రీ యం. సీతారామానుజాచార్యులగారు ఉద్బోధించారు.

తమ ఉపన్యాసాన్ని కొనసాగిస్తూ ఆయనఇంకాఇలాఅన్నారు "జానిసబంధనాలనుండి, విడివడి స్వేచ్ఛాస్వాతంత్ర్యలబ్ధిని పొందిన మనం, పరస్పర వైరుధ్యాలు విస్మరించి, కళా రంగంలో ఒక విశిష్టతను కూర్చుకోవలసియుండి-రాజులు మహారాజులు, అంతరించి, ప్రజాస్వామ్య యుగం అనుపించుకునే ఈ యుగంలో, ప్రజలే మహా రాజులయ్యారు. వివిధ రూపాల్లో విలసిల్లే కళలను ఒక ఉన్నత స్థానానికి గొంపోవలసిన బాధ్యత నేడు ప్రజలపై ఉన్నది. ఈ కారణంగా మన ఈ లలిత కళల విశిష్టతను గుర్తించి, అభ్యున్నతి సాధనకనుగుణ్యమైన హంగులు, వాడ్దులు కల్పిస్తూ ప్రోత్సాహం, ఉత్సాహం కల్గించాలినబాధ్యత, ప్రజా ప్రభుత్వంపట్ల పూర్తిగా ఉండి ఉంది.

అయితే, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సంగీత కళాభివృద్ధి దృష్ట్యా ఒక పరిషత్తును రూపొందించింది. ఇందుకు మనమంతా అభినందిస్తున్నాం కాని, ఈ యదనున మారుమూలల్లో వివిధమైన ప్రోత్సాహం, ఉత్సాహం లేక అభివృద్ధి లోపించి శూనరాకుండా ఉన్న కళను, కళాకారుల్ని ఏకం చేసి సంఘటిత పర్చుకోవలసిన గురుతర బాధ్యత మసందరిపట్లఉంది. సందర్భంలో ముఖ్యంగా తెలంగాణా ప్రాంతంలో ప్రత్యేక కృషీ జరగవలసి ఉంది.

తరతరాలనుండి నిరంకుశ పరిపాలన క్రింద జానిస బంధనాల్తో అన్నివిధాల చెనుకబడినది తెలంగాణాప్రాంతం అని అంతా అంగీకరిస్తున్న విషయమే. ఇది అయథార్థ విషయంకాదు. ఈదృష్ట్యానే ప్రభుత్వ వీధుల్లో నేమి, ప్రత్యేక విధుల్లో నేమి, తెలంగాణాను, ఆంధ్రప్రదేశ్ ఇతర ప్రాంతాల సమానస్థాయిలోనికి తీసుకు రాగలందులకు, ప్రత్యేక పరిధుల్ని సౌకర్యాల్ని సృష్టించి కృషి సల్పుతున్న సాధ్యశ్యాలు మనకు దృగ్గోచరమేఅందును గూర్చి, కళారంగంలో కూడా వెనుకబడిన తెలంగాణా అభివృద్ధి దాయకమైన ప్రత్యేక కృషి నలుపవలసియుంది.

ఈ అభివృద్ధి క్రమకత్వ కారణంగా గత జనవరి మాసాంతంలో, సూర్యాపేటలో, కళాకారుల సమావేశం జరిపి, తెలంగాణా సంగీత నాటకకళాసమితిని రూపొందించడం జరిగింది. ఇటీవల త్యాగరాజోత్సవాల సందర్భంలో గత నెల 21 వ తేదీ సమావేశం జరిపి, కార్యవర్గ ఎన్నిక, కార్యక్రమ వివరణ తీర్మాన స్వరూప స్థితులను సృష్టించడం జరిగింది. అవే తీర్మానాల్ని పునర్ధృవీకరిస్తూ తిరిగి నేడు ఈ సమావేశం జరుపబడింది. ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక కళా పరిషత్తుకు అనుబంధంగా ఏర్పడిన ఈ తెలంగాణ సంగీత నాటక కళా సమితి అచిరకాలంలోనే కళను, కళాకారుల్ని సమన్వయ పరచి సంఘటిత పడుతుందనే పూర్ణ విశ్వాసం నాకు ఉంది. ఇందుకు, ఆంధ్ర ప్రాంతాలకు చెందిన కళాకారులు, ఆంధ్రేతర ప్రాంతాల కళాకారులు కూడా, పూర్ణ సహృదయతను ప్రదర్శించి మన అభివృద్ధిని కోరుతూ, చేయూతనిస్తారని ఆశిస్తున్నాను. తెలంగాణా ప్రాంత కళాకారులు సమైక్య సాధనతో, కేవలం కళా నైపుణ్య ప్రదర్శనకే గాక, దేశాభ్యున్నతికి జాతి వికాసానికి మూలమైన కళాభ్యున్నతి సాధించుటకు అమూల్యమైన ఈసమయమును వెచ్చించి అవిరళకృషితో సంఘటిత పడాలని, భిన్న మనస్తత్వాల్ని విస్మరించి సహృదయత, సమైక్యతతో కూడిన కృషి సల్పి, ఇతర ప్రాంతాల కళారంగంలోని అభివృద్ధి స్థాయికి అంతరంగా కళాభ్యున్నతిని సాధించాలని కోరుచున్నానంటూ తెల్పారు.

ఈ సమావేశానికి శ్రీ కె. పురుషోత్తమ రెడ్డిగారు అధ్యక్షతవహించారు. కళాకారుల సాధక బాధకాల గూర్చి, ఆదరాభిమానాల గూర్చి, శ్రీ పుచ్చా సుబ్రహ్మణ్య శాస్త్రి, టి. సూర్యనారాయణ శర్మ వి. సర్వేశ్వరాచార్యులు యన్. సి పాన్. రామానుజాచార్యుల గార్లు సంభాషించారు అధ్యక్షులు తమ ఆంత్యోపన్యాసంలో, కళాకారులు, భిన్న మనస్తత్వాల్ని, అంతర భేదాల్ని విస్మరించి, ఐక్యభావంతో కృషిసాధన సల్పి, కళారంగంలో తెలంగాణాకు ఒక విశిష్ట స్థానాన్ని కూర్చుకోవాలన్నారు కొన్ని నిర్ణయములు కళాకారులు కళాభిమానులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. యం. కృష్ణమాచార్యులగారి వందన సమర్పణంతో సభ ముగిసింది.

మానవ నిర్మిత గుండె, ఊపిరితిత్తులు

శస్త్ర వైద్య ప్రగతి

మాస్కో, మార్చి 7

ఒక కొత్తరకం కృత్రిమ గుండెనూ, ఊపిరితిత్తులనీ తయారు చేయడానికి సోవియట్ శాస్త్రజ్ఞులు కృషి చేస్తున్నారు. గత సంవత్సరాంతంలో, హృదోగాల శస్త్ర చికిత్సకు ప్రొఫెసర్ అలెగ్జాండర్ విష్‌నెవ్‌స్కీ అనే వైద్యుడు ఒక కృత్రిమ గుండెనూ, ఊపిరి తిత్తినీ యిదివరకే ఉపయోగించాడు.

కృత్రిమ మూత్ర పిండాన్నీ, మూత్రకోశంలో, పైత్యరసకోశంలో చేరే రాళ్ళను పొడిగా చేసివేయడానికై ఒక పరికరంతో సహా సూపర్ సోనిక్ శస్త్రవైద్య పరికరాలనూ తయారు చేయడానికి కూడా శాస్త్రజ్ఞులు కృషి చేస్తున్నారు.

సోవియట్ దేశ ప్రయోగ శస్త్ర వైద్య పరికరాల సంస్థ యిటీవల జరిపిన సమావేశంలో ఈ విషయంతెలియజేయబడింది. వైద్య పరికరాలను డిజైన్ చెయ్యడంలో పాల్గొంటున్న 500 మంది సోవియట్ డాక్టర్లు, ఇంజనీర్లు యీ సమావేశంలో పాల్గొన్నారు.

నరాలనూ, రక్తనాళాలనూ, వేగులనూ కుట్టే పరికరాలతో సహా 80 రకాల పరికరాలను యీ సంస్థ గడచిన ఏడాది డిజైన్ చేసింది. గుండె ఊపిరితిత్తులశస్త్ర వైద్యానికి పరికరాలూ, విద్యుచ్ఛక్తితో పని చేసే ఒక కొత్తరకం కత్తి భారీ స్థాయిలో వుత్పత్తి చెయ్యడం ఆరంభమైంది. —టాస్.

ఉరిశిక్షకు గురియైన ఆల్జీరియా యువతి

ప్రపంచ దేశాల సానుభూతి

లండన్, మార్చి 6

బాంబు అల్లర్లలో పాల్గొన్న నేరానికి అల్జీరియా యువతి జమీలాకు విధించిన ఉరిశిక్షను రద్దు చేయాలని రష్యా అధ్యక్షుడు మార్షల్ క్లిమెంట్ వరోషిలోవ్, ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యదర్శి శ్రీ డాగ్ హెమర్‌షెల్డు కూడా ఫ్రాన్స్ అధ్యక్షుడు శ్రీ రెనె కోటీకి ఈ రోజున సిఫార్సు చేశారు.

సోవియెట్ అధ్యక్షుడు వ్రాసిన లేఖలో రష్యా పౌరులు అనేకమంది ఆ యువతి ప్రాణాన్ని కాపాడటానికి ప్రయత్నించాలని కోరుతూ తనకు లేఖలు వ్రాసినట్టు తెలిపారు.

హెమర్‌షెల్డు న్యూయార్కులో పత్రికా విలేఖరుల గోష్ఠిలో ప్రసంగిస్తూ ఫ్రెంచి ప్రభుత్వం దయాదృష్టితో వ్యవహరిస్తుందని ఆశిద్దాం అని అన్నారు

బీరుట్‌లో లెబనాన్ విద్యార్థుల జమీలా పై విధించిన మరణ దండనకు వ్యతిరేకిస్తూ ప్రదర్శనలు జరిపారు.

ఆల్జీరియా వ్యవహారాలకు సంబంధించిన ఫ్రెంచి మంత్రి శ్రీ రెనె లాకోస్టే కూడా శిక్ష రద్దుచేయాలని అధ్యక్షుడికి సిఫార్సు చేశారు.

76 మంది బ్రిటిష్ పార్లమెంట సభ్యులు, జోర్డాన్ ప్రభుత్వమూ తరతరులు కూడా శిక్ష తగ్గించి వేయాలని కోరిన సంగతి పాఠకులకు విదితమే.

సీతారామ్‌బాగ్‌లో కవిసమ్మేళనం

హైదరాబాద్, మార్చి 7

ఆంధ్ర రచయితలసంఘం సీతారామ్‌బాగ్ శాఖ యాజమాన్యాన మార్చి 6 వ తేదీన కవి, కథక సమ్మేళనము సీతారామ్‌బాగ్ సంస్కృత కళాశాల ఆవరణలో జరిగింది. శ్రీమాన్ వంగీపురం రామానుజాచార్యులవారు అధ్యక్షత వహించారు.

స్థానిక కవులు, కథకులు అనేకులు ఈ సమ్మేళనంలో పాల్గొని అమూల్యములైన తమ రచనలను వినిపించి శ్రోతలను ఆనందడోలికలలో ఊగించారు.

అధ్యక్షులు తమ ప్రసంగంలో హిందువుల పండుగలనుగూర్చి ప్రస్తావించారు. రక్షిణా పూర్ణిమ (రాఖీ పూర్ణిమ) బ్రాహ్మణులకు, విజయదశమి క్షత్రియులకు, దీపావళి వైశ్యులకు, హోలీమహోత్సవంశూద్రులకు ఆచరణ యోగ్యములైన పండుగలుగా ఎంచబడుతున్నవనీ, వీని ఎలాగునైనా ఈ పండుగలన్నీ జాతిభేదం పాటించకుండా అన్ని వర్ణములవారు ఆచరించి ఆనందాన్ని అనుభవించడానికి ఉపయోగపడుతున్నందున ఈ పండుగలు అందరికీ ఆచరణయోగ్యములేనని, కనీసం పండుగపేరున బీదవారు ఆత్మసంతృప్తి పొందుతున్నారని అన్నారు

కార్యదర్శి వందనసమర్పణతో సమ్మేళనం జయప్రదంగా ముగిసింది.

నూరుగు గాజు ఉత్పత్తి

న్యూఢిల్లీ, మార్చి 7

కలకత్తాలోని కేంద్ర కాచ పరిశోధనా సంస్థ నురుగు గాజు అనే ప్రత్యేకరకం గాజును ఉత్పత్తి చేసేందుకు ఒక పద్ధతి కనిపెట్టింది. ఇటీవల లోక్‌సభలో శ్రీ ఎన్. సి. సామంతా, శ్రీ మహావీర్ త్యాగి అడిగిన ఒక ప్రశ్నకు సమాధానంగా కేంద్ర విద్యాశాఖ ఉపమంత్రి, డాక్టర్ ఎం. ఎం. దాస్ పై సమాచారం తెలియజేశారు.

ఈ నురుగు గాజు చాలా తేలికగా ఉండి, శాప నిరోధక ధర్మాలు కలిగి ఉంటుందనీ, నిర్మాణాలకూ, ఎయిర్ కండిషనింగుకూ, శీతలీకరణ యంత్రాలలోనూ యిది ఉపయోగపడుతుందనీ కూడా ఉపమంత్రి పేర్కొన్నారు.

భారత దేశంలో ముడి రాగి ఉత్పత్తి

న్యూఢిల్లీ, మార్చి 4

1957 డిసెంబరులో అంతమైన పాదంలో భారత దేశంలో 1,04,205 టన్నుల ముడిరాగి ఉత్పత్తి అయింది. అంతకు ముందు పాదంలో 98,352 టన్నుల ముడిరాగి ఉత్పత్తి అయింది. 1956 డిసెంబరుతో అంతమైన పాదంలోని ఉత్పత్తి కంటె యీ మొత్తం 1601 టన్నులు ఎక్కువ. బీహార్ రాష్ట్రంలోని సింగ్‌భమ్ జిల్లాలోనే ఉత్పత్తి మొత్తంలో ఉత్పత్తి అయింది.

1957వ సంవత్సరంలోని ముడి రాగి మొత్తం ఉత్పత్తి 4,08,929 టన్నులు 1956లోని ఉత్పత్తి 3,85,190 టన్నులు.

రేడియో వార్తలు

ఆదివారం, మార్చి 9, 1958

హైదరాబాద్

405.4 మీటర్లు (740 కిలోసైకిళ్లు)

ఉ॥ 6-50 సుప్రభాతం; కార్యక్రమ వివరణ 7-00 తెలుగున వార్తలు 7-15 కర్ణాటక సంగీత పాఠం 7-30 హిందూస్థానీ సంగీత పాఠం 7-45 కన్నడమున వార్తలు 8-00 ఆంగ్లమున వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 అమరవాణి; సంస్కృత కార్యక్రమము 8-45 గీత్, భజన్ 9-00 పిల్లల కార్యక్రమము (హిందీ) 9-45 నేటి వినోద కార్యక్రమము (ఉర్దూ) 10-15 విరామ సంగీతం 10-20 గీతావళి 10-30 ఈమని శంకరశాస్త్రి: వీణ 11-00 మీరా పద్యాలు: రాగ్ లలిత్; విలంబిత్ (ఏక్‌తాళ్) దృత్ (తీన్‌తాళ్) 11-30 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 చిత్ర జగత్ 12-50 మరాటీలో వార్తలు 1-00 మరాటీలో కార్యక్రమము 1-45 వేణువు 1-50 తెలుగున వార్తలు 2-00 శాస్త్రీయ సంగీతం 2-15 ఆటవిడుపు 3-00 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 గ్రామసీమ; లక్ష్యసిద్ధి; బుర్రకథ, ఆకురాతి వెంకటేశ్వర్లు, బృందం, ప్రకటనలు, ధరలు వాతావరణము 7-00 తెలుగున వార్తలు 7-15 గ్రామసీమ; ప్రాచీన శిల్పసంపద (ప్రసంగము) డాక్టర్ రాయప్రోలు సుబ్రహ్మణ్యం 7-30 వి. పాటన్‌కర్ 8-30 ప్రస్తుత విషయాలు; ప్రసంగం 8-45 సుగమ్ సంగీత్ 9-00 ఆంగ్లమున వార్తలు 9-15 ఉర్దూలో వార్తలు 9-30 'రసమయి' నేటి కథవాఙ్మయము: గల్పిక (ప్రసంగము) డి. రామలింగం 9-45 గీతావళి 10-00 ఈమని శంకరశాస్త్రి; వీణ 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీటర్లు (840 కిలోసైకిళ్లు)

ఉ॥ 6-30 శుభోదయం 6-35 ప్రసార విశేషాలు 6-40 భక్తిరంజని 7-00 తెలుగున వార్తలు 7-15 నేడు మారి కృష్ణమూర్తి 7-45 సంగీత శిక్షణ 8-00 ఆంగ్లమున వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 అమరవాణి 8-45 ప్రసార సమాప్తి.

మ॥ 1-00 ఎ.ఐ.ఆర్. వాద్యగోష్ఠి 1-30 ఫిల్మ్ గీతాలు 1-40 హిందీలో వార్తలు 1-50 తెలుగున వార్తలు 2-00 అకాశవాణి రికార్డులు 2-15 ఆటవిడుపు 3-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 గ్రామస్థుల కార్యక్రమము 7-00 తెలుగున వార్తలు 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 ఉభయకుశలోపరి, లోకల ఉత్పత్తులకు జవాబులు 7-40 సుగంధసంగీత్, శ్రీ ఆంజనేయశాస్త్రి 8-00 మాకల విశ్వనారాయణ 8-30 ప్రస్తుత విషయాలు 8-45 శాస్త్రీయ సంగీత్ 9-00 ఆంగ్లమున వార్తలు 9-15 సుగమ్ సంగీత్, శ్రీ ఆంజనేయశాస్త్రి 9-30 ఎస్. వి. ఆంజనేయశాస్త్రి 9-45 ఫిల్మ్‌గీతాలు 10-00 మాకల విశ్వనారాయణ 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సౌదీరాజుపై ఆరోపణల ఖండన

మాస్కో, మార్చి 6

అరబ్ రిపబ్లిక్‌కు వ్యతిరేకంగా కుట్ర జరుపటానికి శాను లంచమిచ్చాడని అధ్యక్షుడు నాసర్, జనరల్ నిరాజ్, చేసిన ఆరోపణలను సౌదీ అరేబియా ఈరోజున అధికారికంగా ఖండించినది.

ఆ కథంతా పచిటో సౌదీ అరేబియాకు తెలియదనీ, అది సౌదీఅరేబియా అనుసరిస్తున్న తటస్థ విధానానికి విరుద్ధంగా ఉన్నదని అధికార ప్రకటన వివరించినది. అయితే ఆరోపణలపై వెంటనే దర్యాప్తులు జరుపాలనిమాత్రం సౌదీరాజు ఉత్తర్వు జారీచేశారు.

ధరవరలు

కొత్తూరు సీతయ్య గుప్త దుకాణం

హైదరాబాద్

ఉస్మాన్‌గంజ్ ఫోన్: 4255

7-3-1958 శుక్రవారం

సన్నబియ్యం కొ॥	54-0-0	60-0-0
,, పా॥	65-0-0	78-0-0
దొడ్డు ,,	50-0-0	58-0-0
అక్కుళ్లు కొ॥	52-10-0	58-8-0
19వ నెంబరు	54-0-0	57-0-0
24 నెంబరు బి॥	68-0-0	70-0-0
,, కొ॥	48-8-0	49-0-0
ఢిల్లీ జోగాలు	62-8-0	68 0-0
కె. 12 బియ్యం	59-0-0	61-0-0
జొన్నలు-తెల్లని	86-0-0	98 8-0
,, చట్టి	82-0-0	88-8-0
,, పచ్చవి	81-0-0	82-0-0
వనువు కొ॥	34-0-0	42-0 0
కందులు	39-0-0	41-0-0
ఎర్రకందులు చి॥	36-0-0	37-0-0
పెసలు	44-11-0	58-0-0
మినుములు	49-0-0	50 0-0
శనగలు	86-12-0	87-0-0
ఉలవలు	27-0-0	28-0-0
తెల్లము	28-0-0	34 0-0
మిర్చి	90-0-0	14)-0-0
చింతపండు కొ॥	24-0-0	38-0-0
ఉల్లిగడ్డ	8-0-0	12 8-0
గోధుమలు	46-0-0	63 0-0
ఎర్రగోధుమలు	55-0-0	56 4-0
ఇలాతిపలుకు చి॥	55-8-0	53-0-0
ఇలాతిపలుకు పె॥	75-0-0	76-0-0
ఆముదాలు	56-12-0	58-0-0
ప్రత్తిగింజలు	28-0-0	31-0-0
నూనె 12 సేర్లు	14-9-0	---
కందిపప్పు పె॥	55-0-0	56-0-0
కందిపప్పు చి॥	50-0-0	52-0-0
మినప పప్పు	67-0-0	—
పెసర పప్పు	66-0-0	70-0-0
శనగ పప్పు	48-0-0	44-0-0
నిరశనగ పప్పు	59-0-0	67-0-0
ధనియాలు	41-4-0	45-0 0
యిలాతిశాయ	50-0-0	52-0-0

వెండి, బంగారం ధరలు

దెబ్బుడ భూమయ్య నారాయణ వెండి, బంగారం నగల వర్తకులు సిద్దిఅంబర్ బజార్, హైదరాబాద్-వద, ఫోన్: 5260

తేజాపు బంగారం	112-50
కిసాన్ మార్కు బిళ్ళలు	112-75
వెండి తు॥ 100 కి	198-00
వెండి తు॥ 1 కి	1-95
నవరసు	72-00

అందమైన రంగు రంగుల

* బనారసీ చీరల *

సరికొత్తస్టాకు ఇప్పుడేవచ్చినది. ఒకసారివచ్చి చూచి మీకు నచ్చిన వాటిని ఎన్నుకొనండి

ఆర్. ఆర్. గోపాల్

(సుప్రసిద్ధ క్లాత్‌మర్చంట్లు)

పత్థర్ గట్టి ఫోన్:4654 హైదరాబాద్

(Khan & Sons)

మీ వ్యాపార కేంద్రాలను, మీ గృహాలను

సంరక్షించుకొనటానికి

చార్ మినార్

ఆస్‌బెస్టోస్ సిమెంట్ ప్రొడక్ట్సును ఉపయోగించండి

చూడటానికి ఇంపుగా ఉండటం, చౌకధరలకు దొరకటం, ఎటువంటి ఇంటికైనా అనువుగా ఉండటం చార్‌మినార్ ఆస్‌బెస్టోస్ ప్రొడక్టుల ప్రత్యేకతలు

మీ అవసరాలన్నింటికీ చార్‌మినార్ సిక్సెస్, దక్కన్ ఫ్లాట్ షీట్లు, పైపులు తదితర ఎక్సెసరీలను కోరి లాభంపొందండి

మీకు సమీపంలో నున్న డీలరును కలుసుకోండి లేదా సచిత్ర కరపత్రాలకై వ్రాసి తెప్పించుకోండి

హైద్రాబాద్ ఆస్‌బెస్టోస్ సిమెంట్ ప్రొడక్ట్సు లిమిటెడ్

సనత్‌నగర్, హైదరాబాద్-16

బ్రహ్మాండమైన ప్రాజెక్టులు

బృహత్ ప్రయోజనాలు

ఊదలు నింపే పంటలకోసం పొలాలకు తగిన విరు—గృహాలకు విద్యుచ్ఛక్తి

చిన్నా, పెద్దా పరిశ్రమలు నడపడానికి విద్యుత్తు—

అనేకానేక ప్రయోజనాలు సమకూర్చడానికి వాతతరంగాల్లో బ్రహ్మాండమైన పదిలోయ ప్రాజెక్టులు నిర్మిస్తున్నారు.

భాక్రా-నంగల్, హిరాకుడ్, తుంగభద్ర, దామోదర లోయ, చంబల్, మయూరాక్షి మొ॥ ప్రాజెక్టులు నిర్మించడం ద్వితీయ పంచవర్ష ప్రణాళికలోని బ్రహ్మాండమైన కార్యక్రమం.

ప్రణాళిక పురోగతి

సంపదలకూ, సర్వతోముఖాభివృద్ధికి—



A457/298

పాత్రుడుగారి

బాలసంజీవిని (రిజిష్టర్డు)

పిల్లల లివర్ మరియు స్ప్లీన్ వ్యాధులను నివారించును

డాక్టర్ పిళ్ళా పాపయ్య పాత్రుడు అండ్ బ్రదర్స్,

18, దక్షిణ మాడవీధి, మైలాపూర్, మద్రాసు 4, ఫోన్ : 71864

కుంభకోణము బ్రాంచి: 7, సారంగపాణి కోవిల, తూర్పువీధి

అన్ని మందుల షాపులలోను దొరుకును.

గొప్ప వేలం అమ్మకం

రెడ్ హిల్స్‌లో "గోల్డెన్ లాడ్జి" కి ఎదురుగుండా నున్న ఉత్తమమైన 8 బిల్డింగ్ ప్లాట్లు మార్చి 9 వ తేదీ ఉదయం 9 గంటలకు అందరికంటే ఎక్కువ పాట పాడిన వారికి బహిరంగ వేలంలో అక్కడికక్కడే అమ్మబడును. ఇవన్నీ నీలోఫర్, కాన్సర్, హాస్పిటల్స్‌కు అతిచేరువలో 40 అడుగుల సిమెంటు రోడ్డుపై నున్నాయి. డాక్టర్లకు మంచి అవకాశము. వివరాలను తెలిపే కరపత్రాలు మావద్ద దొరుకును.

ఎస్. మదన్‌లాల్, ప్రొ॥ సెంట్రల్ ఆక్షన్‌హాల్, సుల్తాన్‌బజార్

3 వ దిగ్విజయ వారం!

ప్రొఫెసర్ బిగిన్ రాజుగారి

గ్రేట్ హెర్క్యులియన్ సర్కస్

(ఆసియాలోని పెద్ద సర్కసులలో ఒకటి)

పుట్లీబౌలీ మైదానంలో హైదరాబాద్

నేడు 3 ఆటలు: 3-30, 6-30, 9-30

రేట్లు: 2-40, 1-80, 1-20, 0-60

స్త్రీలకు ప్రత్యేకంగా వర్షా పర్దాలు కూడా గలవు.

(Sunshine)

24 వ సంయుక్త వారం!

సికింద్రాబాద్ నగరంలో ఇంతవరకు 12 వ వారం లోకి ప్రవేశించి, ఇదివరకటి రికార్డులను ఛేదించిన మొదటి హిందీ చిత్రం

పి. ఎస్. వీరప్ప వారి భాభి

ప్రభాత్ హైదరాబాద్ అలంకార్ సికింద్రాబాద్

ఆటల సమయాలు. 3, 6-15, 9-30

11 వ వారం: లక్ష్మి - నాందేడ్

9 వ వారం: సీతారామ్ - గుల్‌బర్గా

4 వ వారం: నందశాంత్ - రాయచూర్

త్వరలో: మోహన్ - బొరంగాబాద్

దీపక్ - లాహూర్

(Trupix) — కర్ణాటక రిలీజ్ —

ఉక్కువంటి ప్లాస్టిక్‌తో భవన నిర్మాణం

మాస్కో, మార్చి 7

బకోవ్, ఆండ్రీవ్ స్కాయా అనే సోవియట్ శాస్త్రజ్ఞులు ఉక్కువలె గట్టిగా వుండే ఒకరకం ప్లాస్టిక్‌ను కనిపెట్టారు. దీనికి వారు "గాజుఉక్కు" అని పేరు పెట్టారు. దీనితో 48 అంతస్తుల మాత్రమే కాదు వుండే మూడంతస్తుల భవనాన్ని నిర్మించవచ్చును. సోవియట్ వాస్తు శాస్త్రవేత్తలు అలాంటి భవనానికి అప్పుడే నమూనా తయారు చేశారు

ఈ ప్లాస్టిక్ ఉక్కులాగే మన్నుతుంది. అయితే బరువులో ఉక్కు కంటె నూటికి 88 వంతులు తక్కువ వుంటుంది. దీనితో కారుకాబులు, తేలికతెప్పలు, మంచి ఫర్నిచర్, విద్యుత్ పరికరాలు, నూనె గనులకు తేలికైన పైపులు తయారు చేయవచ్చును. దీనికి ముడిపదార్థాన్ని తయారు చేయడానికి ఒక లెనిన్‌గ్రాడ్ ప్లాస్టిక్ కర్మాగారంలో ఏర్పాట్లు చేయబడ్డాయి.

శ్రీ వి. గోపాలకృష్ణయ్య

తాలూకా, యర్రగోదావరి జిల్లా

(ఎమ్.ఎల్.ఏ) పిఠాపురం

ఈ విధంగా వ్రాస్తున్నారు: "హైదరాబాదు సికింద్రాబాద్ రోడ్‌లో ఉన్న కంటి వైద్యులు డాక్టర్ లుక్మాన్ గారి [illegible] యాములను (జనతా ఆప్టిషన్) సందర్శించే అవకాశం నాకు కలిగింది. వారితో నా కండ్లను పరీక్ష చేయించుకొని సులోచనాలను తీసుకున్నాను. అవి చాలా సంతృప్తినిచ్చాయి మూడు తరాలు హైదరాబాద్ ప్రజల సేవచేసిన ఒక వృద్ధనేత్రనిపుణుడితో డాక్టర్ గారికి సంబంధమున్నట్లు నా హైదరాబాదు మిత్రుల ద్వారా తెలిసింది. ఆంధ్రప్రదేశ్‌కు ఒక దివ్యమణి, ఆంధ్రప్రదేశ్ కంతకూ సేవచేయడంలో వీరు జయప్రదమగుదురని ఆశిస్తున్నాను."

(సం) తేది. 25-9-1957

(Khan & Sons)

6 వ వారం!

నర్గిస్, బలరాజ్ సాహనీ, డేవిడ్, పృథ్వీరాజ్, మన్‌మోహన్‌కృష్ణ

దీపక్ హైదరాబాద్

ఆటల సమయాలు: 3-30, 6-30, 9-30

నేషనల్ ఆర్ట్ పిక్చర్స్ రిలీజ్ -

(Cima)

బడ్జెట్‌పై విమర్శలకు శ్రీ గోపాలరెడ్డి సమాధానం

(1వ పేజీ తరువాయి)

పాదనను సభ్యులు పరిశీలించాలని అర్థిక మంత్రి విజ్ఞప్తి చేశారు. హెచ్చు వడ్డీ చెల్లించబడుతున్న ఓవర్‌డ్రాఫ్టులనుతీర్చివేయటం ఉపయోగకరమన్నారు. 11 కోట్ల రూపాయల మొత్తం తెలంగాణాపద్దులోనే ఉంటుంది గనుక తెలంగాణాకు ఎట్టి నష్టమూ కలుగబోదని ఆయన స్పష్టం చేశారు.

కేంద్ర ప్రభుత్వం మిగులు బడ్జెట్ తయారు చేసినందుకు కేరళలో అన్ని వర్గాలవారు హర్షించగా, ఆంధ్రలో మాత్రం ప్రతిపక్షాలు ప్రభుత్వాన్ని విమర్శించటం వింతగా ఉన్నదని శ్రీ రెడ్డి గారు అన్నారు. ప్రభుత్వము, పరిపాలనా శాఖలు, ప్రజలు కృషి చేసినందువల్లనే మిగులు బడ్జెట్ తయారుచేయ గలిగాము.

మిగులు బడ్జెట్ తయారుచేయటం హర్షించదగ్గ విషయమంటూ, నుదాగ్రను నుండి ఆంధ్ర విడివడినపుడు 19 కోట్ల లో ప్రారంభమయిన బ్యాలన్స్ షీటు 1955-56వ సంవత్సరంలో 38 కోట్లు, 1956-57వ సంవత్సరంలో 53 కోట్లు 1957-58వ సంవత్సరంలో 63 కోట్ల వరకు పెరిగిందని, రాష్ట్రపురోభివృద్ధిని నిరూపించటానికి ఇది ప్రత్యక్షమైన ఉదాహరణ అని ఆయన అన్నారు. పాంతీయ విభేదాలను విస్మరించి రాష్ట్ర శ్రేయస్సు ధ్యేయంగా సమిష్టి కృషి సాగించాలని శ్రీ గోపాలరెడ్డి విజ్ఞప్తి చేశారు.

ఆంధ్ర, తెలంగాణాల విషయంలో విచక్షణలు చూపబడుతున్నవన్న ఆరోపణలపై ప్రసంగిస్తూ, అన్నివర్గాల సభ్యులు సమావేశమై చర్చలు జరిపి అనుమానాలు తొలగించుకోవాలని ఆయన సూచించారు. తెలంగాణా ప్రాంతీయసమితి సమావేశాన్ని జరపటంలో ప్రభుత్వం ఉద్దేశ్యపూర్వకంగా ఆలస్యం చేయటంలేదనిఆయనఅన్నారు. ఆలస్యం జరపడమే ప్రభుత్వఉద్దేశ్యమైతే సమితి ఏర్పాటుచేయబడటాన్ని మంత్రివర్గం ప్రతిఘటించి ఉండేదని అన్నారు. ప్రాంతీయ సమితి నిబంధనావళి పూర్తి కావటంతోనే బడ్జెట్ సమావేశం ముగిసేలోగా సమితి సమావేశం జరగగలదని ఆయన వెల్లడించారు. ప్రభుత్వ ఉద్యోగుల విషయంలో ఉదాహరణకు అమ్మకం పన్ను శాఖను పేర్కొని శ్రీ గోపాలరెడ్డి ఇలా అన్నారు: "ఇదివరలో ఇంట నగరాలకు 11 మంది అధికారులు ఉండేవారు. 4 కోట్ల రూపాయల ఆదాయం కల మద్రాసు నగరంలో నలుగురు మాత్రమే అమ్మకం పన్ను అధికారులుండేవారు. అదా చేయటానికి గాను ప్రభుత్వం ఈవిషయంలో చర్యతీసుకొన్నది. ఆంధ్రనుండి ఒకరిని, తెలంగాణా నుండి ఒకరిని అధికారులను తీసికొని ఏర్పాటు చేయబడిన కమిటీ సిఫార్సు చేయటం వల్ల ఇంట నగరాలకు నలుగురు అధికారులను మాత్రమే ఉంచి మిగతా వారిని జిల్లాలకు బదిలీ చేయడం జరిగినది.

ఇటీవల డిప్యూటీ కలెక్టరు పదవులు ఇవ్వబడిన 11 మందిలోనూ 8 మంది తెలంగాణానుండి, ముగ్గురు ఆంధ్రనుండి తీసుకొనబడ్డారు. 8 సూపరింటెండెంట్ పదవులు తెలంగాణావారికే ఇవ్వబడ్డాయి. ఒక తెలంగాణా ప్రాంతీయుడు నెల్లూరు జిల్లాలో సూపరింటెండింగ్ ఇంజనీరుగా నియమించబడ్డాడు. ఈ వివరాలవల్ల ఉద్యోగుల ప్రాంతీయ విచక్షణ చూపబడటంలేదన్న విషయం స్పష్టమౌతున్నది."

ఇదివరలో వాల్తేరులో నిర్మించాలనుకొన్న వైద్య పరిశోధనా సంస్థను హైదరాబాద్‌లో నిర్మించటానికి ప్రభుత్వం సంకల్పించిందని ఈ సందర్భంలో అర్థిక మంత్రి వెల్లడించారు.

కేంద్ర ప్రభుత్వం నుండి ఇంకా ఎక్కువ మొత్తాలను రాష్ట్ర ప్రభుత్వం కోరుతున్నది.

శ్రీ బూర్గుల రామకృష్ణరావుగారు, ముఖ్యమంత్రిగాఉన్నప్పుడు తెలంగాణా అభివృద్ధికి నిశ్చయింపబడి, ప్లానింగ్ కమిషన్ ఆమోదం పొందిన పథకాలు పంచవర్ష ప్రణాళికగడువులోగా పూర్తి కాగలవని ఆయన అన్నారు.

అన్ని విషయాలలోనూ తెలంగాణా ఆంధ్రప్రాంతాలకు 1:3 నిష్పత్తిలో ప్రాతినిధ్యంఇవ్వబడుతున్నదనీ, జనాభా నిష్పత్తితోపోలిస్తే తెలంగాణాకు అంత ప్రాతినిధ్యం రాదనీ ఆయన అన్నారు.

బడ్జెట్‌పై నాల్గవ రోజు చర్చ

సికింద్రాబాద్, మార్చి 7

అన్ని పార్టీలకు చెందిన పది మంది సభ్యులతో తెలంగాణా హక్కులను కాపాడటానికి ఒక చిన్న కమిటీని ఏర్పాటు చేయాలని నేడు అసెంబ్లీలో ప్రతిపక్ష నాయకుడు శ్రీ పి. సుందరయ్య సూచించారు. ప్రాంతీయసంఘ నిర్మాణానికి తన పార్టీ వెల్లడిస్తూ, పది మంది సభ్యులతో కూడిన మరో చిన్న కమిటీ ఉండడం ఉపయోగకరమని ఆయన అన్నారు తెలంగాణా, ఆంధ్ర ప్రాంతాలు తొలగించాలనీ, తెలంగాణాకు ఇవ్వబడిన రక్షణలను అమలు పరచటం ప్రభుత్వ విముక్త ధర్మమని శ్రీ సుందరయ్య అన్నారు.

ఉస్మానియా విశ్వవిద్యాలయ ఛాన్సలరు సవరించి ఆంధ్రలోని ఇతర విశ్వవిద్యాలయాలలో చేసినట్లు మనీ బాధ్యతగల మంత్రులు హామీఇచ్చి ఇంకపరకు ఎట్టి ప్రయత్నమూ చేయలేదని ఆయన విమర్శించారు.

శ్రీ రత్న సభాపతి (సోషలిస్ట్) ప్రసంగిస్తూ, ప్రభుత్వముకా ప్రభుత్వంలాగా వ్యవహరిస్తున్నదన్నారు ప్రతి సంవత్సరమూ అప్పు పెరుగుతున్నది కానీ, రాష్ట్ర ప్రభుత్వం మాత్రం కేంద్ర నుంచి ఎక్కువ సహాయంపొందలేకపోతున్నది. పి డబ్ల్యు.డి, విద్యుచ్ఛక్తి శాఖలలో విచారణ జరపటానికి ఒక సంఘం నియమించాలన్నారు.

శ్రీమతిఅమ్మన్నరాజా (కాంగ్రెస్) మాట్లాడుతూ, రైతులపై పన్నుల భారం ఎక్కువయినదన్నారు. రోజు రోజుకు పన్నులు ఎక్కువకావటం తప్ప ఉపయోగం కనపడటంలేదని విమర్శించారు.

ఎన్.జి.ఓ.ల జీతాలు పెంచాలని శ్రీ ఎమ్ ఎన్. అప్పరావు (నేషనలిస్ట్) కోరారు.

పెరిగిపోతున్న నిరుద్యోగ సమస్యను పరిష్కరించటంపై ప్రభుత్వం మౌనం వహించినందుకు శ్రీ బి.వి గురుమూర్తి (కాంగ్రెస్) తనవిచారం వెల్లడించారు. పెద్దభూస్వాములపై ఇంకా ఎక్కువ పన్నులువిధించి ఆవిధంగా వచ్చిన ఆదాయాన్ని తక్కువ జీతాలపి బ్బందికి ఖర్చుచేయాలని సూచించారు. సికింద్రాబాద్ ప్రధాన కార్యాలయ స్థానంగా ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక రైల్వేజోన్ నిర్మించడంవల్ల, ఇండియన్ ఎయిర్‌లైన్స్ ప్రధాన కార్యాలయాన్ని బేగంపేటకు మార్చటంవల్ల నిరుద్యోగసమస్యను కొంతవరకు పరిష్కరించ వచ్చునని ఆయనఅన్నారు.

శ్రీ జానప్ప (స్వతంత్ర), మాజీ ఆంధ్రమంత్రి శ్రీ కూర్మయ్యగారలు ముఖ్యమంత్రి నిరంకుశత్వంగా ప్రవర్తిస్తున్నాడని విమర్శించారు.

ఆంధ్ర, తెలంగాణావిభేదాలుబయలుదేరినందుకు మాజీమంత్రి శ్రీ ఎ. బి నాగేశ్వర రావుగారు విచారం వెల్లడించారు.

రాష్ట్రంలోని ప్రస్తుతపన్నులవిధానం పరిశీలించటానికి పన్నుల పరిశీలన సంఘం ఏర్పాటుచేయాలని శ్రీ అయ్యపరెడ్డి (కాంగ్రెస్) సూచించారు

దేశ సారస్వతంలో ప్రజలకు పరిచయం

హుమాయూన్ కబీర్ అభిభాషణ

వాల్తేర్, మార్చి 7

భారత దేశంలో వర్ధిలుతున్న సుసంపన్నమైన సారస్వతాలలో ప్రజలకు మంచి పరిచయం కలిగించవలసిన ఆవశ్యకతను సివిల్ వైమానిక శాఖ మంత్రి ప్రొఫెసర్ హుమాయూన్ కబీర్ ఈ రోజున ఇక్కడ స్పష్టం చేశారు.

భారత దేశంలో ప్రజలకు భారత సారస్వతాలను గూర్చి, భారతచరిత్రను గూర్చి తెలిసిన దాసికంటె ఐరోపియన్ సారస్వతాలను గూర్చి ఐరోపియన్ చరిత్రను గూర్చి ఎక్కువగా తెలుసునని ఆయన చెప్పుతూ, ఇట్టి పరిస్థితి మనకు లజ్జాకరమని, ఐరోపియన్ సారస్వతాలు ఎంతసుసంపన్నతాలో దేశీయ సారస్వతాలు గూడా ప్రజలకు అంత సుసంపన్నతా లయ్యేటట్లు మనం చూడాలనీ ఒక సారస్వతంలోని ఉద్గ్రంథాలను ఇతర భాషలలోనికి అనువదించాలనీ ఆయన ఉద్బోధించారు. దేశమంతటికీ సమానమైన నాగరికతను, సారస్వతాలను మనం వృద్ధిచేయాలని ఆయన అన్నారు

ప్రొఫెసర్ కబీర్ గత సోమవారం నాడు ఆంధ్ర విశ్వవిద్యాలయయూనియన్ రజతోత్సవ ఉపన్యాసమూ, వీడ్కోలు ఉపన్యాసమూ చేస్తూ అభిప్రాయ వైవిధ్యంలో జీవించగల శక్తిని అలవరచుకోడం అవసరమని అన్నారు తన సొంతమతం పట్ల తన సొంత సంస్కృతి పట్ల ఒకా నొకనికిగల భక్తి ప్రపత్తులు దేశ భక్తిలో అంతర్భాగమని ఆయన చెప్పుతూ ఆంధ్ర వాదాలు జరుపుతున్నట్లుగా భారత వాదాలను జరపాలని కోరారు. భారత జాతీయతనునిర్మించడానికి మనంఇప్పుడు కృషి చేస్తున్నామనీ, ఏక భారతమే ఇప్పుడు మన ఆశయమని వారు అన్నారు.

నవీన ప్రపంచ నాగరికత వివిధ నాగరికతల సమ్మేళనమని ఆయన చెపుతూ మరొక నాగరికత స్వచ్ఛమైన నాగరికత అనీ, ఇతర నాగరికతలతో దానికి సంస్కారం పొత్తుగా లేదనడం కేవలం హాస్యాస్పదమని అన్నారు. వివిధ సంస్కృతుల నాగరికతల సమ్మేళనమే ప్రయోజనకరమైనదనిఅన్నారు.

విశ్వవిద్యాలయ వైస్‌ఛాన్సలరు అధ్యక్షతవహిస్తూ మానవుని సుఖానికి సాధనభూతమయ్యే సరుకుల ఉత్పత్తికి ఇస్తున్న ప్రాముఖ్యం మానవుని వ్యక్తిత్వాన్ని అభివృద్ధిచేయడానికీ, యువకులకు శిక్షణ యివ్వడానికీ ఒసంగబడడం లేదని అన్నారు. దేశ యువకులకు శిక్షణ యివ్వడానికి ఉపయోగపడే సాధనసంపత్తితో ప్రత్యక్ష సంబంధం యేర్పడే అవకాశం ప్రొ॥ కబీరుకు కలుగుతుందని ఆశించారు.

ఇత్తడి, రాగి పారిశ్రామికులపై అమ్మకంపన్ను

రద్దుచేయాలని తిరిగి విజ్ఞప్తి

సికింద్రాబాద్, మార్చి 7

విశ్వకర్మ ఇత్తడి, రాగి సహకార సంఘ అత్యవసర సర్వసభ్య సమావేశం సంఘం వారి ఇత్తడి, రాగి కర్మాగారంలో శ్రీ బి. బ్రహ్మయ్యగారి అధ్యక్షతను జరిగింది.

1957 మార్చి 28వ తేదీన కార్యవర్గం చేసిన తీర్మానాలను సభవారికి చదివి వినిపించడమైనది. ఎవ్వరు అపేక్షించక పోవడంవల్ల ఆ తీర్మానాలనుఏకగ్రీవంగాఆమోదించడమైనది

కార్యవర్గం చేసిన అరవ తీర్మానాను సారం ఇత్తడి, రాగి పారిశ్రామికులపై విధించబడిన అమ్మకం పన్నును రద్దు చేయించాలనీ, సంఘం అభివృద్ధికిగాను రిబేటు ఇప్పించాలనీ సహకార సంఘాల సహాయ రిజిస్ట్రారును, కమర్షియల్ సేలుటాక్స్ ఆఫీసరును తిరిగి కోరడానికి ఏకగ్రీవంగా నిర్ణయించడమైనది.

కార్యవర్గం చేసిన నాల్గవ తీర్మానాన్ని సభవారికి చదివి వినిపించిన తరువాత సభవారు కొన్ని సవరణలతో తీర్మానాన్ని ఆమోదించారు. భారత ప్రభుత్వంవారు ఆంధ్ర ప్రదేశ్ హైదరాబాదు రాష్ట్రానికి కడుదయతో మంజూరుచేసిన ఇత్తడి, రాగి పరిశ్రమ కేంద్రాన్ని ఈ సంఘానికి దాఖలు పరచమని సభవారు వాణిజ్య, పరిశ్రమలశాఖ డైరెక్టరును తిరిగి కోరుతూ తీర్మానించారు.

ఈ విషయమై తగు సంతకాలతో వ్యవహారం జరపడానికి సంఘ ఉపాధ్యక్షులైన శ్రీ అనంతాచారిగారికీ, కార్యదర్శి శ్రీ ఎన్. విక్రమయ్యగారికీ సభవారు అధికారం ఇచ్చారు

రష్యా సూచనలపట్ల అమెరికా అసంతృప్తి

సమాధానం పంపారట

వాషింగ్‌టన్, మార్చి 6

అగ్రరాజ్యాధినేతల శిఖరాగ్ర సమావేశం ఏర్పాటు చేయడానికి జరగవలసినసన్నాహాల తీరును గురించి రష్యాచేసిన సూచనలు అంతర్జాతీయ ఉద్రిక్తతను తగ్గించ గలిగేవిగా లేవని అమెరికా ఈ రోజున రష్యాకు తెలియజేసినది.

ఈ సమస్యపై అమెరికా వైఖరిని వివరిస్తున్న ఒక లేఖ రస్కన్ రాయబారి శ్రీ మిఖైల్ మెన్షికోవ్‌కు ఈ రోజున అందజేయటం జరిగినది.

ఈ లేఖ రష్యావారు గడచిన శుక్రవారంనాడు పంపిన లేఖకు సమాధానం శిఖరాగ్ర సమావేశం ఏర్పాటుచేయాలనే ఉద్దేశంతో రష్యా విదేశాంగ మంత్రుల సమావేశానికి అంగీకరించటంతోపాటు తన శక్తికి లోబడి ఉన్న ఇతర చర్యలను కూడా తీసుకొనడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలుసుకొని అమెరికాకు సంతృప్తి కల్గినదని ఈ లేఖలో కలదు.

కాని రష్యా ఇటీవల పంపిన మెమొరాండం గడచిన డిసెంబర్, జనవరి నెలల్లో రష్యాప్రధాని అమెరికా అధ్యక్షునికి పంపిన లేఖలు మొదలగు వాటి సన్నిటికీ కూడా శిఖరాగ్ర సమావేశానికి సంబంధించిన ఒక ప్రాథమిక విషయాన్ని దృష్టిలో ఉంచుకొని పరిశీలించవలసి ఉంటుందని ఆ లేఖలో పేర్కొన బడినది.

ఆ విషయమిది: "శిఖరాగ్ర సమావేశం ఏ ప్రయోజనం సిద్ధించడం కోసం జరుపబడాలో ఏదో తమాషాజరుపడమే దీని ఉద్దేశమా? లేఖ ఆచరణలో పెట్టగల్గిన నిర్ణయాలు తీసుకొన బడాలా?"

అమెరికా అభిప్రాయంలో శిఖరాగ్ర సమావేశం ఆచరణయోగ్యమైన నిర్ణయాలు తీసుకోవాలని కనీసం కొన్ని రాజకీయ సమస్యలపైనైనా తీవ్రంగా ఆలోచించ నారంభించాలి ఆయుధ పోటీని తగ్గించగలగాలి, అన్ని విషయాలపైన భవిష్యత్తులో విస్తృత ఒడంబడికలు కుదరటానికి అనువైన వాతావరణాన్ని సృష్టించాలి.

"ఇంతమాత్రమైనా సాధించలేని సమావేశం మానవజాతియొక్క హేతుబద్ధమైన కోరికలను తీర్చజాలదు" అని అమెరికా లేఖ ప్రకటిస్తున్నది.

బుల్గానిన్ లేఖలో కొత్తవిశేషం

మాస్కో, మార్చి 7

శిఖరాగ్ర సమావేశంలో అంతర్జాతీయ యుద్ధావసరాలపై వినియోగించు కోరాదన్న విషయంపై చర్చ జరపటానికి రష్యా సంసిద్ధంగా ఉన్నదని ప్రధాని బుల్గానిన్ అధ్యక్షుడు ఐసెన్‌హోవర్‌కు నిన్నటిదినం పంపిన లేఖలో తెలియజేసినట్టు టాస్ వార్తా సంస్థ నేడు ప్రకటించినది.

ప్రాంతీయ కాంగ్రెస్ కమిటీ తీర్మానాలు

(1వ పేజీ తరువాయి)

ప్రభుత్వం సాధ్యమైనంత త్వరలో ఒకఉన్నతాధికారసంఘాన్ని నెలకొల్పాలని కార్యవర్గంవారు అభ్యర్థించారు.

ప్రత్యేకఆహ్వానంపై ప్లానింగ్ మంత్రి శ్రీ వి వి రావు, ఇరిగేషన్ మంత్రి శ్రీ జె. వి. నరసింగరావుగార్లు కూడా సమావేశంలో పాల్గొన్నారు. సమావేశంలో కార్యవర్గసభ్యులు శ్రీ పి.వి. నరసింహారావు, ఎన్. రామచంద్రారెడ్డి, జె. రామిరెడ్డి, కె జనార్దనరెడ్డి, కొండాలక్ష్మణ్‌గార్లు పాల్గొన్నారు. ప్రత్యేక ఆహ్వానంపై సమావేశానికి హాజరైన ఇతరుల్లో శ్రీయుతులు కె. ఎస్. నారాయణ, ఎన్. నరోత్తమరెడ్డి, వాసుదేవ నాయక్‌గార్లు ఉన్నారు.

ఇరాక్‌లో శాంతి, భద్రతాస్థితి ఛిన్నాభిన్నమై పోయినది

పత్రికలపై పాక్ ప్రధాని నూన్ ఆరోపణ

కరాచీ, మార్చి 7

కరాచీలో శాంతి, భద్రతా పరిస్థితి ఛిన్నాభిన్నమై పోయిందని ప్రధాని నూన్ ఈ రోజున పాకిస్తాన్ జాతీయ అసెంబ్లీలో ప్రకటించారు

'దురదృష్టం కొద్దీ రాజకీయ సంబంధమైన ఊరేగింపులూ, ఉపన్యాసాలు, ఓట్లకోసం ప్రజలను రెచ్చగొట్టే బహిరంగ సభలు ఫెడరల్ రాజధానిలో (కరాచీ) ప్రజలకు అధికారుల పట్ల, శాంతిభద్రతలపట్ల గౌరవం కించత్తయినా లేకుండా చేశాయని ఆయన అన్నారు.

గత మంగళవారం నాడు నగర పరిసరాలలో జరిగిన కొట్లాటలను గురించి, నిన్నటి ఘోరమైన అగ్నిప్రమాదాన్ని గురించి ఆయన ఒక ప్రకటన చేస్తూ, గోరంతలు కొండంతలుగా చేసి ప్రకటించిన పత్రికలను ఆయన తప్పు బట్టారు. 'పత్రికలు అధ్వాన్న స్థితిలో ఉన్నవి అవి ఇష్టం వచ్చినట్లు వ్రాస్తున్నవి ఇట్టి అబద్ధాలను వ్రాసే వారిని 'గోడకానించి కాల్చి చంపాలి' అని ఆయన అన్నారు. 'ఇలా చేసినట్లయితే భావ ప్రకటనా స్వాతంత్ర్యానికి భంగం కలిగిందని పార్లమెంటుసభ్యులు ప్రభుత్వానికి ఫిర్యాదు చేస్తారు. మంగళవారం నాడు జరిగిన కొట్లాటలలో ఒక శిశువును బండకుచేసి కొట్టారని వార్తా పత్రికలలో ప్రకటించ బడింది. ఇవి కేవలము అబద్ధాలు, అతిశయోక్తులు. పత్రికలవారు' రాజకీయ వేత్తలూ ఎక్కువ బాధ్యతతో ప్రవర్తించాలి' అని ఆయన హెచ్చరించారు.

ప్రభుత్వంవారు నగరాన్ని 20 డివిజన్లుగా విభజించి, శాంతి భద్రతలను సమర్థంగా రక్షించడానికి, ఒక్కొక్క డివిజనుకు ఒక్కొక్క మేజిస్ట్రేటును నియమించడానికి నిశ్చయించారని ఆయన వెల్లడించారు. ఫెడరల్ రాజధాని నుంచి రాష్ట్రాలకు, రాష్ట్రాల నుంచి రాజధానికి పోలీసులను, ఇతర అధికారులను మార్చే సూచనను కూడా ప్రభుత్వం పరిశీలిస్తున్నదని ఆయన తెలిపారు.

వయ్యూరు పంచదార ఫ్యాక్టరీ కార్మికుల సమ్మె

మార్చి 10 నుండి ప్రారంభం

విజయవాడ, మార్చి 7

వయ్యూరు పంచదార ఫ్యాక్టరీ కార్మికులు వచ్చే పదవ తేదీ నుండి సమ్మె చేయాలని. కె. పి. పి; కె.ఐ.పి. కార్మికసంఘం తీర్మానించింది. ఈ కార్మికసంఘం కమ్యూనిస్టుల ఆధీనంలో ఉన్నది కొందరు కార్మికులను పనిలోనుండి తీసివేసినందుకు ఆక్షేపణ పూర్వకంగా తాకీదుమ్మె చేయాలని నిశ్చయించినట్లు వారు ప్రకటించారు

ఇందుకు ప్రథమ చర్యగా పనిలోనుండి తీసివేయబడిన కార్మికులు 8 వ తేదీవరకు నిరాహారదీక్షకు పూనుకొన్నారు.

న్యూఢిల్లీ, మార్చి 7

1957-58 ఆర్థిక సంవత్సరానికి అవసరమైన ప్రత్యామ్నాయ ఖర్చులకు సంబంధించి రైల్వే మంత్రి శ్రీ జగ్‌జీవన్ రామ్ ఈ రోజున లోక్‌సభలో 45 04 కోట్లరూపాయల మేరకు ఒక అప్రోపియేషన్ బిల్లును ప్రవేశపెట్టారు.

సప్లి మెంటరీ డిమాండ్లపై జరిగిన చర్చలో నిజానికి పై మొత్తం సొమ్ము అంతనీ లోక్ సభ ఇంతకు ముందే ఆమోదించినది.

వివాహ మహోత్సవం

హైదరాబాద్, మార్చి 7

శ్రీశాంతి అచ్యుత రామయ్యగారి ప్రథమపుత్రిక చి॥ సౌ॥ వరలక్ష్మి శ్రీదువ్వూరి భావన్నశాస్త్రిగారి ద్వితీయ పుత్రుడు చి॥ సూర్యప్రకాశరావు బి.ఎ. గార్లకు నేడు లింగంపల్లిలోని కన్యాదాత వసతిగృహంలో వైభవంగా వివాహం జరుపబడింది.

విజయవంతమైన 6 వ సంయుక్త వారం!

శ్రీ రాజరాజేశ్వరీ ఫిలిం కంపెనీవారి

అన్న-తమ్ముడు

నటీనటులు: ఎన్.టి. రామారావు, జానకి, సూర్యకాంతమ్మ, ఆర్. నాగేశ్వరరావు, రాజసులోచన, గిరిజ, మాలతి, రేలంగి

సాగర్ హైదరాబాద్ — వ్యాలడైజ్ సికింద్రాబాద్

నేడు 3 ఆటలు: 2-30, 6-30, 9-30

మార్కండేయ వరంగల్

— చామియా రిలీజ్ —

విజయవంతమైన 6వ సంయుక్త వారం!

అశేష ప్రజాదరణ పొందుతున్న పౌరాణిక చిత్రం.....

విజయగోపాల్ వారి

గంగా గౌరీ సంవాదం

నటీనటులు: జానకి, కృష్ణకుమారి, [illegible], రమణారెడ్డి, నాగయ్య, సి. హెచ్. నారాయణరావు, రాగిణి, హేమలత

రాహత్ హైదరాబాద్ — రీగల్ హైదరాబాద్

ఆటల సమయాలు: 2-30, 6-30, 9-30

(Cima) — [illegible] రిలీజ్ —

ది నిజాం సుగర్ ఫ్యాక్టరీ లిమిటెడ్

(హైదరాబాద్—ద. లో స్థాపించబడినది)

ప్రకటన

26-3-1958 వ తేదీన నిజాం సుగర్ ఫ్యాక్టరీ లిమిటెడ్ వాటాదార్ల అసాధారణ సర్వసభ్య సమావేశము జరుగునని 25-2-1958 న ప్రకటించిన ప్రకటనకు అనుబంధంగా ఈప్రకటన జారీచేయబడుచున్నది. "సమావేశానికి హాజరై ఓటుచేయడానికి అర్హతనుకలిగినసభ్యుడు తనకు బదులుగా ఓటుచేయడానికి ఇంకొకరిని నియమించుకొనవచ్చును. ఆవిధంగా నియమించ బడినవ్యక్తి సభ్యుడై ఉండనవసరంలేదు."

బోర్డు ఆదేశానుసారం

హసరత్‌మంజిల్, ఆబిద్‌రోడ్ హైదరాబాద్ 7-3-1958

ఫర్ ది నిజామ్ సుగర్ ఫ్యాక్టరీ లిమిటెడ్ ది హైదరాబాద్ కన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్

కె. ఐ. విద్యాసాగర్ ఆపరేటివ్ డైరెక్టరు మేనేజింగ్ ఏజంట్లప్రతినిధి

జయభేరి మ్రోగిస్తున్న 4 వ సంయుక్త వారం!

ప్రతి కుటుంబానికి ఒక చక్కని సందేశాన్నందించే అసమానమైన పౌరాణిక చిత్రం...

నందీ పిక్చర్స్ సమర్పించు

శ్రీ కృష్ణ గారడి

(బభ్రు విజయార్జున గర్వ భంగం)

నటీనటులు:

జగ్గయ్య, అమర్‌నాథ్, ఎ. వి సుబ్బారావు, శివరావు, సూర్యకళ, రేవతి, లలితారావు, కనకం

దర్శకత్వం: వై. వి. రావు — సంగీతం: పెండ్యాల

కమల్ హైదరాబాద్ — రాజేశ్వర్ సికింద్రాబాద్ — లక్ష్మి వరంగల్ — ప్రభాత్ నిజామాబాద్

ఆటల సమయాలు: 2-45, 6-00, 9-30

(TRUPIX) — ప్రభాత్ పిక్చర్స్ ప్రయివేట్ లిమిటెడ్ రిలీజ్ —

Printed and Published by Srimati Seeta Yudhvir at Vir Milap Press, Mukarramjahi Road, Hyderabad. Editor: K. S. Subrahmanyam.